సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
శనివారం 5-4-2025
పేజీలు: 8



# అదుపుతప్పి ఆర్టీసీ బస్సు బోల్తా

## ఆరుగురికి తీవ్ర గాయాలు

## అనకాపల్లి జిల్లాలో ప్రమాదం



(అనకాపల్లి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్)

టెక్కలి నుండి రాజమండ్రి వెళ్తున్న ఏపీఎస్ఆర్టీసీకి చెందిన అల్ట్రా లగ్జరీ బస్సు శుక్రవారం యలమంచిలి మండలం పురుషోత్తపురం జంక్షన్ జాతీయ రహదారిపై నుంచి అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లి.. కొబ్బరి చెట్టును ఢీకొని బోల్తాపడింది. ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సులో 22 మంది ప్రయాణికులు ఉన్నారు. క్షతగాత్రులను అనకాపల్లి ఎన్.టి.ఆర్.ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడంలో సహాయం చేశారు.

సింహాచలం బస్‌స్టేషన్‌లో

# అందుబాటులోకి ఆధునీకరణ టాయిలెట్స్



విశాఖపట్నం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: ఏపీఎస్ఆర్టీసీ విశాఖపట్నం రీజనల్ మేనేజర్ బి. అప్పలనాయుడు సింహాచలం బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ ఆధునికరణ చేసి వాటిని ప్రయాణికులకు ప్రవేశానికి అనుమతించారు. చాలా రోజుల నుండి సింహాచలం బస్‌స్టేషన్‌లో ఆధునీకరణ చేయమని ప్రయాణికులు సిబ్బంది విజ్ఞప్తి చేయగా అప్పలనాయుడు చొరవ తీసుకొని స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రలో శుభ్రత పెంచుతూ సింహాచలం బస్ స్టేషన్ భక్తులకు టాయిలెట్ సదుపాయము ఆధునీకరణ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహాచలంలో ఈనెల 30న చందనోత్సవం సందర్భంగా శ్రీ నరసింహస్వామి చందనోత్సవం కలెక్టర్ ఆదేశాల ప్రకారంగా ప్రయాణికులకు ప్రయాణికులకు (తరువాయి 2వ పేజీలో)

# 26 జిల్లాల్లో ప్రారంభమైన స్లాట్ బుకింగ్




- స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్‌తో కొత్త చిక్కులు ?
- వ్యక్తం అవుతున్న భిన్నాభిప్రాయాలు
- నష్టాలే ఎక్కువ అంటున్న ప్రజలు

(విశాఖపట్నం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్)

ఆస్తుల క్రయ విక్రయాలు ఇకపై స్లాట్ బుకింగ్ ద్వారా నే జరపాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ ల శాఖ తీసుకున్న నిర్ణయం పై ప్రజలలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా ప్రతి జిల్లాకు ఒక కేంద్రంలో ఈ నూతన విధానం శుక్రవారం నుంచి అమలులోకి వచ్చింది. పాస్ పోర్ట్ కు ఏ విధంగా స్లాట్ బుకింగ్ చేసుకుని నిముషాల వ్యవధిలో పని జరిగిపోతుందో అలానే రిజిస్ట్రేషన్ లు జరిగిపోతాయని అధికారులు చెబుతున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు వేరుగా కనిపిస్తుంది. స్లాట్ బుక్ చేసుకుని నిముషాలలో పని జరగడం అన్నది పైకి చూడటానికి బాగానే కనిపిస్తుంది. ప్రారంభం అయిన శుక్రవారం రోజే వెబ్ సైట్ లు మొరాయింపు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. రోజుకు 39 స్లాట్ లు మాత్రమే బుకింగ్ కు అవకాశం ఉంది. స్లాట్ బుక్ చేసుకున్న వారికే రిజిస్ట్రేషన్ చేస్తారు. స్లాట్ బుక్ చేసుకోకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే సాయంత్రం 5-30 వరకూ వెయిట్ చేయాల్సిందే. ఈ నూతన విధానం పట్ల విద్యాధికులు సంతృప్తి ముఖ్యం చేస్తుండగా దిగువ, మధ్య తరగతి ప్రజలు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### స్లాట్ బుకింగ్ ఈ విధంగా...

ముందుగా రిజిస్ట్రేషన్ శాఖ వెబ్ సైట్ లోకి వెళ్లి స్లాట్ బుక్ చేసుకోవాలి. ఏ తేదీన రిజిస్ట్రేషన్ చేసుకోవాలో ఎంపిక చేసుకోవాలి. అందులో సూచించిన సమయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. డాక్యుమెంట్స్ అన్నీ అప్ లోడ్ చేయాలి. ఫీజులన్నీ చెల్లించాలి. వాటిని సబ్ రిజిస్ట్రార్ పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. రిజిస్ట్రేషన్ కోసం ఎంపిక చేసిన రోజు సూచించిన సమయానికి సాక్షులతో వెడితే పది నిమిషాలలో పని అయిపోతుందని అధికారులు చెబుతున్నారు.

### స్లాట్ బుకింగ్ తో నష్టాలు....

వెబ్ సైట్‌లో స్లాట్ బుకింగ్ అన్నది నిరక్షరాస్యులకు అయోమయానికి గురి చేస్తుంది. రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికే మొగ్గు చూపుతున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. ఉదాహరణకు ఒక వృద్ధుడు తన వీలునామా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి మంచిరోజు సెలెక్ట్ చేసుకుంటాడు. కానీ ఆరోజు స్లాట్ బుకింగ్ దొరకదు. ప్రతి ఒక్కరూ మంచిరోజు చూసి రిజిస్ట్రేషన్ చేసుకుందామనుకుంటారు. కానీ స్లాట్ బుకింగ్ ద్వారా కొందరికే తప్ప అందరికీ అది సాధ్యం కాదు. దశమి, ఏకాదశి వంటి కొన్ని ప్రత్యేక దినాలలో రిజిస్ట్రేషన్ కు మంచి డిమాండ్ ఉంటుంది. కాని స్లాట్ బుకింగ్ 39 మందికి మాత్రమే సాధ్యం. మంచిరోజు స్లాట్ బుకింగ్ లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే సాయంత్రం 5-30 తరువాత మాత్రమే సాధ్యం. ఆ సమయంలో డిమాండ్ ను బట్టి రిజిస్ట్రేషన్ ఫీజులు అనధికారికంగా అధికంగా చెల్లించాలి. ఈ విధానం సబ్ రిజిస్ట్రార్ లకు బాగా కలిసి వస్తుందనే చెప్పవచ్చు. ఇంకో నష్టం ఏమిటంటే స్లాట్ బుకింగ్ చేసుకుని ఫీజులన్నీ ముందుగానే చెల్లించాక మృతి చెందడం కాని, అనారోగ్య కారణాలు, ఏ ఇతర కారణాల వలనైనా అనుకున్న సమయానికి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి చేరుకోకపోతే పెద్ద మొత్తంలో చెల్లించిన సొమ్ము నష్టపోవాల్సిందే. అలాగే వేసవి కాలంలో స్లాట్ (తరువాయి 2వ పేజీలో)

సమాజంలో మహిళలకు

# సంపూర్ణ భద్రత కల్పించాలి

## కేంద్ర మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి




విశాఖపట్నం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: మానవజాతిని నిర్మించి, నడిపించే మహిళలకు సంపూర్ణ భద్రత, భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైన ఉందని కేంద్ర మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు ఎస్.విజయభారతి అన్నారు. సిరిపురం వద్ద ఒక హోటల్లో నిర్వహించిన శ్రీ అధికార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గృహహింస బాధిత మహిళలకు బాసటగా నిలిచే శ్రీ అధికార్ కేంద్రానిచ కేంద్ర మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి, నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి సభ్యురాలు విజయభారతి మాట్లాడుతూ మహిళలకు భద్రత కల్పించే విధంగా ఆశ్రయ కేంద్రాలు ఏర్పాటు కావడం అభినందనీయమని చెప్పారు. భారతదేశంలో మహిళలకు ఎంతో గౌరవం ప్రముఖ స్థానం కల్పించే సంస్కృతి ఉందని, నేటి పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉండడం విచారకరమని అన్నారు. కుటుంబ వ్యవస్థ బలోపేతం కావాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, మహిళలపై దాడులు పెరగడం తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయని చెప్పారు. నిత్యం తమకు 500కు పైగా ఫిర్యాదులు వస్తాయని, వీటిలో 100 వరకు మహిళలకు సంబంధించినవే ఉంటాయని చెప్పారు. ప్రతి సంవత్సరం లక్షలాదిమంది మానవ అక్రమ రవాణాకు బాధితులుగా మారడం విచారకరమని చెప్పారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా ఉండడం ఎంతో అవసరమని చెప్పారు. ఉత్తర భారతంలో తాను చూసిన అనేక కేసులు తన మనసును కలచివేస్తున్నాయని వివరించారు. ప్రతి వ్యక్తి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. మహిళలకు అవసరమైన హక్కులను, భద్రతను రాజ్యాంగం కల్పించిందని వివరించారు. చట్టాలను వాటినీ నిర్వహించే వ్యవస్థలు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి మాట్లాడుతూ విభిన్న సంఘటనలు నేపథ్యంలో, బాధితులుగా మారిన మహిళలు తమ వద్దకు వస్తుంటారని వారి సమస్యలు ఎంతో సున్నితమైనవని పలు ఉదాహరణలతో వివరించారు. వేధింపులు ఎదుర్కొంటున్న వారికి కుటుంబం నుంచి కూడా సహకారం కరువుతోందని చెప్పారు. కేవలం (తరువాయి 2వ పేజీలో)

# నేడు, రేపు పిడుగులతో కూడిన భారీ వర్షాలు



విశాఖపట్నం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: రాష్ట్రంలో 3 రోజులపాటు విభిన్న వాతావరణం కొనసాగుతుందని ఏపీఎస్‌డీఎంఏ వెల్లడించింది. ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల శని, ఆదివారాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం కాకినాడలో మోస్తరు వానలు, సోమవారం అల్లూరి, కాకినాడ, తూ.గో, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందంది. మిగతా జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

## అటవీ సంరక్షణ ప్రకృతి సంరక్షణలపై అవగాహన సదస్సు



**పాచిపంట, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** నేచర్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా 4 వ తేదీన సాలూరు, పాచిపెంట మండలాల్లో 10 ఉన్నత పాఠశాల నుండి సుమారుగా 30 మంది విద్యార్థులను ఒక బృందంగా ఆలూరు అటవీ ప్రాంతానికి ఏపీఎన్జీసి మరియు అటవీ శాఖ ఆధ్వర్యంలో నేచర్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సత్యనారాయణ మరియు అవతారం వ్యవసాయ శాఖ ఉద్యోగులు హాజరయ్యారు. మరియు పాంచాలి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బంకులు శ్రీనివాసరావు కొత్తవలస ఉపాధ్యాయులు ఆదినారాయణ మాతూమూరు పాఠశాల ఉపాధ్యాయిని సుజాత హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఏపీఎన్జీసి కస్టర్ కోఆర్డినేటర్లు ఈ జానకి మరియు డి ప్రసన్నకుమార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అటవీశాఖ ఉద్యోగులు విద్యార్థులకు అటవీ సంరక్షణ విధానాల గురించి ప్రకృతి సంరక్షణ బాధ్యతను చక్కగా వివరించారు మరియు వ్యవసాయ శాఖ ఉద్యోగులు విత్తన బంతులను తయారు చేసే విధానము మరియు దాని ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీ నిర్వహించడం జరిగింది.

## అన్న కేంటీన్లు భేష్.. అత్యుత్తమ 15 కేంటీన్లలో మూడింటికి చోటు




**విజయనగరం బ్యూరో, ఏప్రెల్ 04 , మేజర్ న్యూస్ :** అనునిత్యం పేదవారి ఆకలిని తీరుస్తున్న అన్న కేంటీన్లుకు చక్కని గుర్తింపు లభించింది. జిల్లాకు చెందిన మూడు అన్న క్యాంటీన్లకు రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకులు దక్కాయి. ఈ మూడు క్యాంటీన్ల నిర్వహణ పట్లా ప్రజలనుంచి 98 శాతానికి పైగా సంతృప్తి వ్యక్తం కావడం విశేషం. రుచికరమైన, నాణ్యమైన ఆహార పదార్థాలను నామమాత్రపు ధరకే అందిస్తూ, ప్రజల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లకు జిల్లా ప్రజలు జైకొట్టారు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన క్యూఆర్ కోడ్ ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లాకు చెందిన మూడు అన్న క్యాంటీన్లు మెరుగైన ర్యాంకులను సాధించాయి. బొబ్బిలి ఆర్అండ్‌బి ఆఫీసు సమీపంలోని అన్న క్యాంటీన్‌కు రాష్ట్రస్థాయిలో ఐదో స్థానం, విజయనగరం ప్రకాశం పార్కులోని క్యాంటీన్‌కు ఏడో స్థానం, ఘోషా ఆసుపత్రిలోని అన్న క్యాంటిన్‌కు పదో స్థానం దక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 205 అన్న క్యాంటీన్లలో కేవలం 15 క్యాంటీన్లకు మాత్రమే మెరుగైన ర్యాంకులు దక్కగా, వాటిలో జిల్లాకు చెందిన మూడు క్యాంటీన్లకు పదిలోపు స్థానాలు దక్కడం ప్రత్యేకంగా చెప్పవచ్చు. బొబ్బిలి అన్న క్యాంటీన్ నిర్వహణ విషయంలో మొత్తం 2034 మంది క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను చెప్పగా, వీరిలో 1995 మంది (98 శాతం) సానుకూలంగా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విజయనగరం ప్రకాశం పార్కు క్యాంటీన్ నిర్వహణపై 1593 మంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా, వీరిలో 1578 మంది (99 శాతం) నుంచి సానుకూల స్పందన వ్యక్తమయ్యింది. అదేవిధంగా ఘోషా ఆసుపత్రి క్యాంటీన్ విషయంలో 1035 మంది తమ అభిప్రాయాలను తెలియజేయగా, వీరిలో 1017 మంది (98 శాతం) సానుకూలంగా స్పందించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశాలకు అనుగుణంగా, ఎప్పటికప్పుడు క్యాంటీన్ల నిర్వహణను మెరుగుపరుస్తుండటంతో, జిల్లాకు ఈ అరుదైన గౌవరం దక్కింది. జిల్లాలోని మూడు అన్న క్యాంటీన్లకు రాష్ట్రస్థాయిలో మెరుగైన ర్యాంకులు లభించడం పట్ల అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అభినందించారు. వీటి నిర్వహణను మరింతగా మెరుగుపరిచి, ప్రజలకు రుచికరంగా, నాణ్యమైన భోజనాన్ని, అల్పాహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని అన్ని అన్న క్యాంటీన్లూ నిర్వహణలో ఒకదానితో ఒకటి పోటీపడి, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సాధించాలని కలెక్టర్ కోరారు.

### సారా రహిత గ్రామాలుగా

# తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎక్సైజ్ మొబైల్ సీఐ నరసింహమూర్తి



**పాచిపెంట, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** గ్రామీణ మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నాటు సారా తయారీ దిగుమతి విక్రయాలు సంపూర్ణంగా నిషేధించడం లక్ష్యంగా తమ శాఖ కృషి చేస్తుందని అందుకు ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎక్సైజ్ మొబైల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి కోరారు. నవోదయం 2.0 విధానం ద్వారా గ్రామాల్లో ముమ్మరంగా నాటు సారా నిషేధం పై ప్రచారం చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. అలాగే మండల గ్రామస్థాయి నాటు సారా నిషేధ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కమిటీల్లో ప్రజాప్రతినిధులు రెవెన్యూ పంచాయతీరాజ్ ఎక్సైజ్ పోలీస్ శాఖల అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తారని సీఐ నరసింహమూర్తి వివరించారు. సాలూరు మక్కువ పాచిపెంట మండలాల్లో నాటు సారా ప్రభావిత గ్రామాలను గుర్తించి ఏబీసీ కేటగిరీలుగా ఆయా గ్రామాలను కేటాయించి దశలవారీగా సంపూర్ణ సారా నిషేధం జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు గ్రామాల్లో గోడ పత్రికలను విడుదల చేశారు. పాచిపెంట మండలంలో నాటు సారా విక్రయాలు వినియోగం ప్రధానంగా ఉండే గ్రామాలు గా తమ శాఖ గుర్తించిన అమ్మ వలస కర్రివలస గోగాడ వలస మాతమూరు గురువు నాయుడుపేట గొలుగువలస తదితర గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఏర్పాటు చేయడం జరుగుతుందని కొన్ని గ్రామాల్లో గ్రామకంఠం పాటగా షాపులు నిర్వహిస్తున్న విషయాన్ని సిఐ దృష్టికి తీసుకు రాగా స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. తొలిత నాట్సారా సమూల నిర్మూలనకే కృషి చేయడం జరుగుతుందని బెల్ట్ షాపులపై చర్యలు తీసుకుంటామని దాటవేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ ఎం రవి ప్రసాద్ ఎక్సైజ్ సిబ్బంది. ప్రజా ప్రతినిధులు ఎంపీపీ ప్రతినిధి పాచిపెంట వీరనాయుడు, పాచిపెంట ఎంపీటీసీ దండి ఏడుకొండలు, రెవెన్యూ శాఖ తరపున పి తిరుమలరావు, పంచాయతీరాజ్ శాఖ తరపున ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీరాజ్ రెవెన్యూ ఎక్సైజ్ శాఖల అధికారులు నాటు సారా నిర్మూలన కొరకు ఏర్పాటుచేసిన గోడ పత్రికను విడుదల చేశారు.

## శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే బేబీ నాయనకు ఆహ్వానం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** గుమ్మలక్ష్మీపురం మండలం, గుణద గ్రామానికి చెందిన శ్రీ లలిత విద్యా గణేశపీఠం (ఆశ్రమం) ఆధ్వర్యంలో ఈనెల 6న నిర్వహించనున్న శ్రీ సీతారామ కళ్యాణం సామూహిక శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవానికి బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన కు శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 6న శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు దైవజ్ఞుడైన వేద పండితుల మహోత్తరమైన సామూహిక శ్రీ సీతారామ కళ్యాణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ మేరకు ఆరోజు ఆ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సంపూర్ణ అనుగ్రహానికి పాత్రులు కావాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే బేబీ నాయన కు వినతి పత్రం సమర్పించిన వారిలో డుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, నిర్వాహకులు శంకర్రావు మాస్టారు, వడ్లమాని మారుతి, తదితరులు ఉన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## సమాజంలో మహిళలకు సంపూర్ణ భద్రత కల్పించాలి

భర్త నుంచే కాకుండా తమ పిల్లలనుంచి కూడా మహిళలు వేధింపులు ఎదుర్కొంటున్న సంఘటనలు తన వద్దకు వచ్చాయని చెప్పారు. ఇటువంటి వారికి ఆశ్రయం కల్పించే విధంగా స్త్రీ అధికార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచనను, నిర్వాహకులను అభినందించారు. బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్టనర్ పి.సి.దొరస్వామి మాట్లాడుతూ గృహహింస బాధితులైన మహిళలకు తమ సంస్థలో ఉపాధి కల్పించడానికి తాము సిద్ధంగా ఉంటామని వారికి ఆర్థిక భరోసాను కల్పించే విధంగా తమ సంపూర్ణ సహకారం ఇస్తామని ప్రకటించారు. నగరాలలో ఇటువంటి కేంద్రాలు రావడం ఎంతో మంచిదని చెప్పారు. స్త్రీ అధికార్ కేంద్రం నిర్వాహకురాలు, సామాజిక కార్యకర్త అనిత సకురు మాట్లాడుతూ త్వరలో ఈ కేంద్రాన్ని పరవాడ వద్ద ఏర్పాటు చేస్తున్నామని, గృహహింస బారిన పడిన ప్రతి మహిళకు ఇక్కడ ఆశ్రయం కల్పిస్తామని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటువంటి కేంద్రాలు 7 నుంచి 8 వరకు నెలకొల్పడం తమ తదుపరి లక్ష్యమని వివరించారు. గృహహింసకు లోనైన వారిని చేరతీయడం, అదే విధంగా ఆ కుటుంబాలను చక్కదిద్దడం కూడా తమ లక్ష్యమని వివరించారు. భార్యాభర్తలు స్నేహితులుగా ఉండాలని కోరారు. హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఒకరిని ఒకరు గౌరవించుకోవడం, అర్థం చేసుకోవడం కుటుంబ వ్యవస్థలో ఎంతో ప్రధానమని చెప్పారు. భారతీయ మూలాలు విలువైనవని, పురాణాలలో స్త్రీలకు అత్యంత ప్రాధాన్యత కల్పించిన విధానాన్ని విపులీకరించారు.

## అందుబాటులోకి ఆధునీకరణ టాయిలెట్స్

ఎటువంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది సేవలందిస్తూ మార్గమధ్యలో ఎటువంటి రిపేర్లు జరగకుండా ఎప్పటినుండి మెరుగుపరచాలని మెకానికల్ సిబ్బందికి డ్రైవర్ స కండక్టర్లకు గేట్ మీటింగ్ ద్వారా తెలియపరిచినారు. అదేవిధంగా సింహాచలం బస్ స్టేషన్ లో పెయింట్స్ బల్లలు అందిస్తూ చేస్తూ ఈ బస్ స్టేషన్ లో ఏపీఎస్ఆర్టీసీ పార్సెల్ సర్వీస్ ని కూడా వినియోగించుకోవాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేసి ఉన్నారు. శ్రీ భద్రాచలం కు ఐదు ఆరు తారీకుల్లో శ్రీరామ నవమి సందర్భంగా ద్వారకా బస్ స్టేషన్ నుండి ప్రయాణికులు బట్టి స్పెషల్ బస్సులు కూడా నడుపుతున్నాయని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమానికి డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ డిపో మేనేజర్ సింహాచలం శ్రీ కె.రాజశేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ నరసింహారావు, అసిస్టెంట్ ఇంజనీర్ కొండలరావు, సూపర్వైజర్స్ సిబ్బంది పాల్గొన్నారు

## 26 జిల్లాల్లో ప్రారంభమైన స్లాట్ బుకింగ్

బుకింగ్ టైంతో వృద్దులకు చాలా ఇబ్బందులు కలుగుతాయి. ఇప్పుడైతే వృద్దులు సాయం సమయంలో వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. ఇంతవరకూ ఇల్లు కాని , భూమి కాని కొనుక్కుని సొంతం చేసుకునే వారు వ్యర్జం, దుర్ముహూర్తం చూసుకుని మంచి గడియలలో రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఇపుడు స్లాట్ బుకింగ్ తో ఆ అవకాశం ఉండదని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు.

# మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు.

కె.కోటపాడు, ఏప్రిల్ 04( మేజర్ న్యూస్)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్ నిధులు రూ. కోటి 61లక్షల 65వేల వ్యయంతో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాలుగు గ్రామాల్లో నిర్మించిన సీసీరోడ్లు, పశువులకు నీటితొట్టె, పశువులకు షెడ్, రక్షిత నీటి పథకంను మాడుగుల ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు. పాతవలసలో రూ.40లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును దాలివలసలో రూ. 20.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, రూ.35 వేలతో నిర్మించిన సామూహిక పశువుల నీటితొట్టెను, సింగందొర పాలెంలో రూ.12.60లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, ఎ.కోడూరులో రూ.36.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, రూ. 2.30లక్షలతో నిర్మించిన పశువుల షెడ్ ను, రూ.50లక్షల ఖర్చుతో నిర్మించిన రక్షిత నీటి పథకంను రాష్ట్ర వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ఈ ప్రారంభోహెరీత్సవాల్లో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి



మహేష్, జామినారాయణమూర్తి, జామి శ్రావణ్, జామి బుచ్చిరాజు, కోంద్రపు రామకృష్ణ, రెడ్డి రామస్వామి, వెలగల పైడం నాయుడు, వెలగల శ్రీను, పిల్లల రమణ, బొడ్డు అక్కు నాయుడు, డాన్ దొగ్గ అచ్చం నాయుడు, లెక్కల ప్రసాద్, కన్నూరు సూరిబాబు, జూ రెడ్డి రాము, చీపురుపల్లి రామారావు, దొగ్గ దేవుడు బాబు, పైలా అమ్మాజీ, కూటమి నాయకులు, మండల ఇంజనీర్లు, అన్ని శాఖల అధికారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వలస గ్రామాలమధ్య బి.టి.రోడ్డుకు ఎమ్మెల్యే బండారు హామీ.



కె.కోటపాడు,ఏప్రిల్ 04 (మేజర్ న్యూస్): వలస గ్రామప్రజల వినతులపట్ల మాడుగులఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని మండలంలోని సూదివలస గ్రామ టీడీపీ యూనిట్ ఇంచార్జి యాళ్ల నాయుడు (జేసీబీ నాయుడు) చెప్పారు. పాతవలస సీసీ రోడ్లను ప్రారంభంచేయడానికి మా గ్రామం సూది వలస మీదుగా వెళ్ళిన ఎమ్మెల్యేను మాజీ సర్పంచ్ యాళ్ల సింహాచలంనాయుడు, మేమూ మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. సూదివలస- పాతవలస గ్రామాల మధ్య సుమారు కిలోమీటరు బీటీ(తారు) రోడ్డును వేయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై అయన స్పందించి మూడు నెలల్లో రోడ్డు మంజూరు చేరు-స్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే మండలంలో సూదివలస గ్రామానికి తొలి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానని, గ్రామంలో కూరగాయలు పండించే రైతుల్లో 15మందికి రైతుబజారు కార్డులు కావాలని కోరగా మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి హామీ ఇచ్చారని జెసిబి నాయుడు తెలిపారు. వినతుల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు టీడీపీ యూనిట్ ఇంచార్జి జేసీబీ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేష్, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు సబ్బవరపు రాము నాయుడు, నాయకులు జూరెడ్డి రాము, బోలెం బుల్లిదొర, రుద్ర ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఎం ఎల్ సి సి లో సమస్యలు పరిష్కారం



మునగపాక ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది, ఈ సమావేశంలో తాహసిల్దార్ ఎస్ ఆదిమేశ్వరి మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం అని అన్నారు, అలాగే ఎంపీడీవో ఎం ఉషారాణి మాట్లాడుతూ ఇరుపక్షాల ఫిర్యాదుదారులు సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని, అన్నారు, ఏ ఎస్ ఐ దొర మాట్లాడుతూ కోర్టు చుట్టూ తిరిగి తమ సమయాన్ని వృధా చేసుకోకుండా, ఇటువంటి పరిష్కార వేదికలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విశేషుబాబు, రీ సర్వే డీటీ పడాల్, వీఆర్వోలు, సర్వేయర్లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# బీసీ కార్పొరేషన్ లోన్ కు ఇంటర్వ్యూలు పూర్తి.

## ఎంపీడీవో: సాంబశివరావు.

కే కోటపాడు. ఏప్రిల్ 4( మేజర్ న్యూస్)

మండలంలోని శుక్రవారం ఉదయం నిర్వహించిన బీసీ కార్పొరేషన్ లోన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ, ఆయా బ్యాంకుల యజమానులతో ఇంటర్వ్యూలు నిర్వహించి సజావుగా పూర్తి చేశామని, స్థానిక ఎంపీడీవో సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని 645 మంది దరఖాస్తులు చేసుకోగా, 528 మంది ఇంటర్వ్యూలో పాల్గొన్నారు తెలిపారు. వీరందరికీ ఆయా బ్యాంకుల మేనేజర్లు త్వరలోనే మెసేజ్లు అందిస్తారని, ఈ సందర్భంగా తెలిపారు. ఏది ఏమైనప్పటికీ మండలంలోని 124 మంది కి మాత్రమే లోన్స్ అందించేందుకు అవకాశం ఉంటుందని, ఈ సందర్భంగా ఎంపీడీవో సాంబశివరావు తెలియపరిచారు.







# రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిధులతో ఎంపీపీ స్కూల్ కి సిమెంట్ రోడ్డు

## స్కూల్ కి సిమెంట్ రోడ్డు పనులకు మామిడి ఆదిలక్ష్మి శంకుస్థాపన



గొలుగొండ ఏప్రిల్ 4 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో పాతమల్లంపేట పంచాయతీ గల ఎన్ గదభాపాలెం గ్రామంలో నకుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నిధులతో %వీస్రా%స్కూల్ సిమెంట్ రోడ్డు పనులు గెడ్డం ఆదిలక్ష్మి ఆనంద్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు గెడ్డం నానాజీ గారు నిలాపు చంద్రరావు చీమల రాము గొర దేవుడు వార్డ్ నెంబర్ చీమల భవాని స్కూల్ మాస్టర్ పి ఈశ్వరరావు రూత్తల నాగరాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి వరకు సంవత్సరాంత పరీక్షలు ఏర్పాట్లు



- రావికమతం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ : మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఈనెల 7 నుంచి 17 వరకు సంవత్సరాంత పరీక్షలు నిర్వహించనున్నామని ఎంఈఓ తలుపులు తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో 71 పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి చదివే 2116 విద్యా ర్థులు 6 నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదివే 3199 విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొన్నారని ఆయన చెప్పారు. వీరికి సంబంధించిన పరీక్ష పేపర్లను అయ్యా పాఠశాల ల స్కూల్ కాంప్లెక్స్ లకు పంపుతున్నామని తెలిపారు. పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు నిర్ణీత సమయంలోగా పరీక్ష పేపర్ల ను పాఠశాలలకు తీసుకెళ్లాలని ఆదేశించారు..

# వారాడ గ్రామంలో స్వచ్ఛత సేవా కార్యక్రమం.




కే కోటపాడు,ఏప్రిల్ 4( మేజర్ న్యూస్)

అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలం వారాడ గ్రామంలో శు క్రవారం ఉదయం స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా ఇంటికి వెళ్లి పారిశుద్ధ్యం, పరిసరాల భద్రతపై అవగాహన కల్పించామని, పంచాయతీ ఈవో( కార్యదర్శి) బోకం సరోజినీ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి చెత్తాచెదాలను శుభ్రం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్రెపోటు వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యుడు లెక్కల గోపి, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, సేవ దళ్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ




**నెల్లిమర్ల, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల సీకేఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్ సెకెండియర్ విద్యార్థులకు శుక్రవారం పుస్తకాలు పంపిణీ చేశారు. 342 మంది విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలతో పాటు ఒక్కొక్కరికి 12 చొప్పున నోట్ పుస్తకాలను ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ అందజేశారు. కళాశాలలో త్వరలో నిర్వహించే తరగతులను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది ముందుగానే పుస్తకాలు అందజేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవనోపాధుల పెట్టుబడిపై శిక్షణ




**నెల్లిమర్ల, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఎన్యుమరేటర్లకు నెల్లిమర్ల వెలుగు కార్యాలయంలో శుక్రవారం జీవనోపాధుల పెట్టుబడిపై శిక్షణ అందించారు. శిక్షణ పొందిన ఎన్యుమరేటర్లు ఆయాగ్రామాల్లోని డ్వాక్రా సంఘాలు ఎంత మొత్తంలో రుణాలు తీసుకున్నాయి? ఆ ఋణాలతో ఏమేం వ్యాపారాలు చేశారు? తదితర వివరాలు సేకరించాలని ఏపీఎంలు సురేష్ కుమార్, పద్మ తెలిపారు. డ్వాక్రా మహిళల జీవనోపాధి మరింత మెరుగుపరచడానికి శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

## గర్భాం క్లస్టర్‌లో వీఓఏల సమావేశం



**మెరకముడిదాం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండలంలో గర్భాం క్లస్టర్ లో వి ఓ ఏ లు మరియు ఎన్యూమరేటర్స్ తో శుక్ర వారం వెలుగు ఏ పి ఎం దనలక్ష్మి సమావేశంను నిర్వహించారు. మండలంలో అన్ని స్వయం సహాయక సంఘాల వార్షిక ఋణ ప్రణాళిక, మరియు జీవనోపాధి ప్రణాళికలుపై ప్రతీ 8 సంఘాలుకు ఒక ఎన్యుమరేటర్ను నియామకం చేసి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఏపిఎం ధనలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి గరివిడి క్లస్టర్ వెలుగు ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మ, ఏపిడి, సీ సీ లు హాజరయ్యారు.

## మెరుగైన ఓటర్ల జాబితా తయారు చేయాలి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల రెవెన్యూ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏఈఆర్ఓ, తహసీల్దార్ సుదర్శనరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. నియోజకవర్గానికి సంబంధించి మెరుగైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలని కోరారు. జాబితాలో మార్పులు, చేర్పులు చేపట్టేందుకు సలహాలు సూచనలు అందించాలన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్ల గుర్తింపునకు కూడా సహకారాన్ని అందించాలని కోరారు. సమావేశంలో టీడీపీ నాయకులు కంది చంద్రశేఖరరావు, గేదెల రాజారావు, ఎన్నికల డీటీ జగన్నాథరావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం

**లక్కవరపుకోట, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** మండలములోని కల్లెంపూడి గ్రామం లో శుక్రవారం పరిసరాల పరిశుభ్రత చెత్త సేకరణలో తీసుకోవల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహనా కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యములో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణ అధికారు కుమార్ పాల్గొన్నారు ప్రతి ఇంటికి వెల్లి తడి చెత్త పొడి చెత్త సేకరణ ఎలా వేరు చేసి పెట్టాలో ప్రజలకు వివరించారు పరిసరాలు పరిసుభ్రముగా ఉంటే క్రిమికీటకాలు పెరగవు అని కొన్ని రోగాల బారిన పడకుండా వుండా ఆరోగ్యాంగా ఉండవచ్చు అన్నారు ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.




# నేడే మండల సర్వసభ్య సమావేశం..!

**గ్రామ సభలను తలపిస్తున్న మండల సమావేశాలు..!**

**అందరూ ఆహ్వానితులేనని! బోర్డు పెట్టేస్తున్న వైనం.!**

**ఈ సారైనా సమస్యలపై సమగ్ర చర్చ జరిగేనా.!**



**మెరకముడిదాం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం నేడు జరగనుంది.ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వ సభ్య సమావేసాలుకు ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉంది. మండలంలో ప్రజల సమస్యలను తీర్చే ఈ మండల సర్వ సభ్య సమావేశంలు రాను, రానూ గ్రామ సభలను తలపించే విధంగా తయారవుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. దీంతో మండలం సర్వసభ్య సమావేశాల ఆశయాలు నెరవేరడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ సర్వ సభ్య సమావేశంలో "అనధికార సభ్యులే " ఎక్కువగా ఉండడం వల్ల అజెండాలో అంశములు పక్కదారి పడుతున్నాయని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలియ వచ్చింది. మండల సమావేశమునకు అందరూ ఆహ్వానితులే అన్నట్లు అధికారులు వ్యవహరించడంతో సభ్యులు, సభ్యులు కాని వారు అందరూ సభలోకి ప్రవేశించి చర్చను పక్కదారి పట్టిస్తున్నట్లు కూడా ఆరోపణలు మొదటి నుంచి ఉన్నాయి. సభలో ఉన్న మొత్తం ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు 45 మంది సభ్యులు ఉండగా, ఇందులో ప్రతి పక్ష సభ్యులు కేవలం ఇద్దేరే ఉండడం విశేషం. పెద్దగా ప్రతిపక్ష సభ్యులు లేకపోవడం, అందరూ మావాళ్లే వదిలేయండి అని ప్రజా ప్రతినిధులు ఒత్తిడి కూడా సమావేశాలు గ్రామ సభలా మారడానికి కారణమన్న విమర్శలూ ఉన్నాయి. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశంలో ప్రజలు తో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఉండాలి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో ప్రజలు కు ఎదురవుతున్న పలు సమస్యలను ఆ వేదిక పై అంశాల వారీగా చర్చించేందుకు సభ్యులు సూచనలు చేస్తూ ఉండాలి. ప్రజా ప్రతినిధులు ఈ సూచనలను, సలహాలను చర్చించి వాటిని కార్యరూపం దాల్చే విధంగా అధికారులకు అప్పగించాలి. అధికారులు తర్వాత మీటింగులో ముందు సమావేశం లో తీసుకున్న చర్యలను సభలో ఆసీనులైన గౌరవ సభ్యులకు తెలియపరచాలి. అప్పుడే మండలం సర్వసభ్య సమావేశమునకు సార్ధకత చేకూరుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే సభ్యులును సమావేశ పరచడంలోనూ, చర్చించే అంశాలు అమలు పరచుటలోనూ అధికారులు విఫలం అవుతున్నారన్న విమర్శలు కోకొల్లలు. దీన్ని ఆఖరుకు గ్రామ సభగాను మార్చేస్తున్నారన్న అభిప్రాయం సభ్యుల్లోనూ, ప్రజల్లోనూ వ్యక్తం అవుతోంది. సభ్యత్వం ఉన్న వారూ, లేని వారూ అందరూ ఈ సమావేశంనకు అతిథులే అన్నట్లు మండల సమావేశంలో ఆసీనులై పోతుండడం, సొంత ఏజెండాను ఎత్తుకోవడం, అజెండాలోని అంశములు పక్కదారి పట్టటం ఇందుకు నిలువెత్తు నిదర్శనం. దీంతో సభలో చర్చించాల్సిన విషయాలు పక్కదారి పడుతున్నాయని సభలో సభ్యత్వం కలిగిన సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల సమావేశంపై ఒక సభ్యుడు స్పందిస్తూ, ఏదో కాఫీ, టీ కోసం వచ్చినట్లుగా ఉందని మండల సర్వసభ్య సమావేశంలో కొత్త దనం లేదని వ్యాఖ్యానించడం గమనార్హం. సభను నడిపించే అధికారి దీనిపై దృష్టి పెట్టి ఈసారైనా మండల సమావేశం లో గౌరవ సభ్యులు విజ్ఞప్తులను నివృత్తి చేయించి, సభను సజావుగా జరిపించి ప్రజల మనోభావాలను చూరాగొనేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు గౌరవ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పండ్లను కృత్రిమంగా పండిస్తే కేసులు నమోదు: జేసీ సేతుమాధవన్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 4 , మేజర్ న్యూస్ :** రసాయనిక పదార్థాలు వినియోగించి పళ్లను కృత్రిమంగా పండించి విక్రయించే వారిపై కేసులు నమోదు చేస్తామని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ చెప్పారు. పండ్లను కృత్రిమంగా పండించడం వల్ల పండ్ల నాణ్యత దెబ్బతినడంతో పాటు ఇటువంటి పండ్లను తినడంవల్ల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని, ఈతరహా పద్ధతులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కృత్రిమంగా రసాయనాలను వినియోగించి పండించిన పండ్లను తినడం వల్ల పెప్టిక్ అల్సర్‌లు, తలనొప్పి,మైకం, ఇతర న్యూరోలాజికల్ సమస్యలు ఏర్పడే అవకాశం వుందని అందువల్ల ఈతరహా పళ్లను మార్కెట్‌లో విక్రయించకుండా జిల్లా అధికారులతో ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. పండ్లను కృత్రిమంగా పండించేందుకు రసాయనాల వినియోగించడాన్ని నిరోధించేందుకు ఈ టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో విస్తృతంగా పండ్ల దుకాణాలు, నిల్వ ప్రదేశాలను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ టాస్క్ ఫోర్స్‌లో కన్వీనర్‌గా జిల్లా సహాయ ఫుడ్ కంట్రోలర్ వుంటారని, జిల్లా ఉద్యాన అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, మునిసిపల్ కమిషనర్, మార్కెటింగ్ శాఖ ఏ.డి., సభ్యులుగా వుంటారని తెలిపారు. టాస్క్ ఫోర్స్ మొదటి సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబరులో నిర్వహించారు. కృత్రిమంగా పండించే పండ్లు తక్కువ రుచితో వుంటాయని, యీ విధానంలో పండించిన పండ్లలోని రసాయన మలినాలు వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి తదితర లక్షణాలను కలిగిస్తాయనే విషయాన్ని ప్రజల్లో, వాటిని విక్రయించే వారిలో అవగాహన కలిగించాలన్నారు. రానున్న వేసవిలో డిమాండ్‌ను తీర్చడానికి మామిడి పండ్లను తరచుగా కృత్రిమంగా పండిస్తారని, దీనిపై ఆహార కల్తీ నిరోధక అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఆహార కల్తీ నియంత్రణ శాఖ సహాయ కంట్రోలర్ ఎస్.ఈశ్వరి, డిపిఓ వెంకటేశ్వరరావు, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, ప్రాంతీయ రవాణా అధికారి, జిల్లా ఉద్యాన అధికారి జమదగ్ని, మార్కెటింగ్ ఏడి బి.రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మొజ్జాడ యుగంధర్...



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్

మే 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తిరుపతి నగరంలో జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మొజ్జాడ యుగంధర్ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ పార్టీ ఆఫీసులో జాతీయ మహాసభలకు సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ నలుమూలల నుండి జాతీయ మహాసభలో యువత పాల్గొంటారని, 29 రాష్ట్రాల నుండి జాతీయ మహాసభలకు ప్రతినిధులుగా హాజరవుతారని అన్నారు. మే 15వ తేదీ వేలాదిమంది యువతతో ర్యాలీ, బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా మే 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మాటను గాలికొదేశారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య ను పరిష్కారం చేయడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ద్వారా దేశంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. యువజన హక్కుల సాధనకై ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, వాసు, క్రాంతి, హరి తదితరులు పాల్గొన్నారు




## ఈ నెల 13 న పైలా వాసుదేవరావు స్మారక సభ

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసాద్.



పలాస,ఏప్రిల్ 04,మేజర్ న్యూస్.

భారత విప్లవోద్యమంలో శ్రీకాకుళం సాయుధ గిరిజన రైతాంగ పోరాటానికి ప్రత్యేక రాజకీయ విశిష్టత వుందని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ అన్నారు.పలాసలో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరజీవి పైలా వాసుదేవరావు చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని అన్నారు.ఇటు ఉద్దానంలో పంచాది కృష్ణమూర్తి,తామాడ గణపతి,పాణిగ్రాహి సుబ్బారావు, చాగంటి భాస్కరరావు,అటు ఏజెన్సీలో వెంపటాపు సత్యం,ఆదిభట్ల కైలాసం వంటి సుప్రసిద్ధ విప్లవ నేతలతో పాటు వందల మంది విప్లకారులను దారుణంగా ప్రభుత్వం పొట్టనపెట్టుకున్న తర్వాత విప్లవోద్యమ పునర్నిర్మాణం ఓ కీలక కర్తవ్యంగా ముందుకు వచ్చిందనీ,ఆ దశలో పైలా వాసుదేవరావు కీలక పాత్ర పోషించాడని అన్నారు.ఆ క్రమంలో ఆయన సిపిఐ (ఎం.ఎల్) రాష్ట్ర కార్యదర్శిగా,కేంద్ర కమిటీ సభ్యునిగా ఎదిగి అనేక ముఖ్య బాధ్యతల్ని పోషించారన్నారు.ఆయన మరణించి 15 ఏళ్లు నిండుతుందనీ,ఈ సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం పలాసలో పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి సభను సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ నిర్వహించనుందని అన్నారు.ఈ సందర్భంగా ప్రదర్శన కూడా వుందన్నారు.ఈ ఏడాది నలుగురు ముఖ్య పార్టీ నాయకుల వర్ధంతులను ప్రత్యేకంగా జరిపి విప్లవస్ఫూర్తి పొందాలని తమ పార్టీ కేంద్రకమిటీ భావించినట్లు అన్నారు.రాయల సుభాష్ చంద్రబోస్ (మార్చి), పైలా వాసుదేవరావు (ఏప్రిల్), చంద్ర పుల్లారెడ్డి (నవంబర్) మాదాల నారాయణ స్వామి (డిసెంబర్) ల ప్రత్యేక సంస్మరణ సభల ద్వారా విప్లవ స్ఫూర్తిని పొందాలని నిర్ణయం చేసింది.ఈ నలుగురు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర పార్టీ నిర్మాణంలో ఆయా దశల్లో అత్యంత కీలక పాత్ర పోషించడమే కాకుండా కేంద్ర కమిటీ సభ్యులుగా ప్రాతినిధ్యం వహించడం విశేషమని పేర్కొన్నారు.పైలా వాసుదేవరావు వర్ధంతి ఈ నెల 13వ తేదీ ఆదివారం పలాసలో ఉదయం 10:30 కి స్మారక ప్రదర్శన ప్రారంభమై అప్పయ్య దొర ఇంటి సమీపాన గల గ్రౌండ్ (ఖాళీ స్థలం) లో బహిరంగ సభగా మారుతుంది.ఈ సభకు పార్టీ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి,రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర ప్రకాష్ అధ్యక్షత వహిస్తారు.ఈ సభలో వక్తలుగా.... సాదినేని వెంకటేశ్వరరావు (కేంద్ర కమిటీ సభ్యులు)పి.ప్రసాద్ (సి.పి.ఐ. (ఏం.ఎల్) న్యూడెమోక్రసీ ఏ.పి. రాష్ట్ర అధికార ప్రతినిధి, వై. కొండయ్య (రాష్ట్ర కమిటీ సభ్యులు),చిట్టిపాటి వెంకటేశ్వర్లు ఏ.ఐ.కె.ఏం.ఎస్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏం. వెంకటేశ్వర్లు (ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు),వంకల మాధవరావు రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాకుళం జిల్లా సహాయ పి రమణి పి ఓ డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, సన్నశెట్టి రాజశేఖర్ (అరుణోదయ సాంస్కృతి సమాఖ్య రాష్ట్ర ఎం వినోద్ (పిడిఎస్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోరకల బాలకృష్ణ ఏ.ఐ. కె.ఏం. ఎస్ జిల్లా నాయకులు జుత్తు వీరస్వామి ఐఎఫ్టియు జిల్లా నాయకులు ప్రసంగిస్తారని ఆయన పేర్కొన్నారు.

## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

### - శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, ఏప్రిల్ 04 మేజర్ న్యూస్:

కూటమి ప్రభుత్వం సంపూర్ణమైన విద్యను అందించే దిశగా అన్ని విధాల కృషి చేస్తుందని శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుండే ఉన్నతమైన భవిష్యత్తును అందిపుచ్చుకు నేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ క్రమంలో ఉచిత పాఠ్యపుస్తకాలను ఇంటర్మీడియట్ విద్యార్థులకు అందజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు ,జిల్లా అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు ,వూన్న పెద్దబాబు ,జామి వెంకట్రావు , బోయిన ఆనంద్ ,బతకల సంతోషి , పుచ్చల కల్పన ,స్థానిక నాయకులు, కార్యకర్తలు కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తీవ్రత నుంచి బయటపడేందుకు తగు జాగ్రత్తలు పాటించాలి


### రెంటికోటలో చలివేంద్రం ప్రారంభం.



పలాస,ఏప్రిల్ 04,మేజర్ న్యూస్.

వేసవి తీవ్రత నుంచి బయటపడేందుకు ప్రతీ ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని పలాస మండలం రెంటి కోట పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ఎస్ మౌనిక సూచించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనలతో.. రెంటికోట మెయిన్ రోడ్ నందు చలివేంద్రం ను రెంటి కోట వైద్యాధికారి డాక్టర్ ఎస్ మౌనిక మరియు సర్పంచ్ తిరుమల రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మౌనిక మాట్లాడుతూ దూరప్రాంతాలకు వెళ్లేటప్పుడు లేదా పని చేసేటప్పుడు నాలుక పొడిబారిన, లేదా చర్మం పొడిబారిన వీలైనంతవరకు ఎక్కువగా నీటిని తీసుకోవాలని చెప్పారు.అలాగే బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీని ధరించి వెళ్ళాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవోస్ అధ్యక్షులు బోనెల గోపాల్ పంచాయతీ సెక్రెటరీ సద్గుణ రావు, మహిళా పోలీస్ వాసంతి ,టిడిపి నాయకులు కరియామంత్ర, పి హెచ్ న్ సత్యవతి, సూపర్వైజర్ లు రిషికేశ్వరరావు,ఈశ్వరమ్మ, యు డి సి సుదర్శన్,విమల,ప్రభావతి,త్రివేణి,యోగేశ్వరి తదితరులు పాల్గొన్నా

## ప్రభుత్వ కార్యాలయాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి




నరసన్నపేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:

ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క ప్రభుత్వ కార్యాలయాలలో తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. శుక్రవారం నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రభుత్వ కార్యాలయాలలో తప్పనిసరిగా చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. మంచినీటితోపాటు మజ్జిగ కూడా ప్రజలకు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో తహశీల్దార్ టి సత్యనారాయణ, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం



నందిగాం సూర్య :ఏప్రిల్ 04. మేజర్ న్యూస్.

నందిగామ మండలం హరిదాసు పురం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పనులను ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ మాట్లాడుతూ వేతనదారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పైల నేతాజీ, చాప కృష్ణారావు ,కొర్లాపు బాలాజీ, పంచాయతీ కార్యదర్శి పద్మనాభం పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య: ఎంఈఓ2 పేడాడ దాలినాయుడు.

నరసన్నపేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ : నరసన్నపేట మండలంలో యారబాడు, కొర్లారుపల్లి, లింగాలపాడు గ్రామాల్లో నిర్వహించిన అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి 2 పేడాడ దాలినాయుడు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇంటింట ప్రచారంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన, విలువలతో కూడిన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం యూనిఫామ్, అందించడంతోపాటు విద్యార్థుల ప్రగతికి అహర్నిశలు శ్రమించే ఉపాధ్యాయ బృందం పనిచేస్తుందని, విద్యార్థి ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కు ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయి. తల్లిదండ్రులు విజ్ఞతతో ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఆమోదిత పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు కార్యక్రమంపై అన్ని రాజకీయ పార్టీలు సలహాలు సూచనలు తెలపాలి



**బొబ్బిలి, ఏప్రిల్ 04: మేజర్ న్యూస్:** ఓటరు నమోదు కార్యక్రమం పై అన్ని రాజకీయ పార్టీలు తమ వంతు సలహాలు, సూచనలు తెలపాలని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు తెలిపారు. గౌరవ భారత ఎన్నికలు సంఘం వారి ఆదేశాలు మరియు జిల్లా ఎన్నికల అధికారి & జిల్లా కలెక్టర్, విజయనగరం వారి ఆదేశాలు ప్రకారం శుక్రవారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. బొబ్బిలి రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో, నెంబర్.14, బొబ్బిలి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి, బొబ్బిలి వారి అధ్యక్షతన నియోజకవర్గం పరిధిలో ఉన్న అందరు జాతీయ మరియు ప్రాంతీయ రాజకీయ పార్టీల యొక్క అధ్యక్షులు మరియు వారి తరపున హాజరయ్యారు. అయిన ప్రతినిధులతో ఎస్ ఎస్ ఆర్ -2025 తుది ఓటర్ల జాభితా ప్రచురుణ జరిగిపోయిన సందర్బంగా, అవుసరమగుచోట పోలింగ్ కేంద్రాల క్రమబద్దీకరణ, ఓటరు జాభితా సరళీకరణ, నిరంతర ఓటర్ల నమోదు ప్రక్రియ, తొలగింపు, మార్పులు బదిలీలు మరియు ఓటరు కార్డుకు ఆధార్ నెంబర్ అనుసంధానం తదితర ఎన్నికల అంశములపై ప్రతీ నెలవారీ సమావేశాలలో భాగంగా, ఏప్రియల్ నెలకు సంబందించి సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశంలో బొబ్బిలి ఎన్నికల ఉప తాసిల్దార్ బలివాడు గౌరీ శంకర్రావు, తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, వైఎస్సార్ మండల పార్టీ అధ్యక్షుడు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట రమణ, పాల్గొన్నారు.

# మా ఇంటికి స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు, కరెంటు చార్జీలు తగ్గించాలని వీధుల్లో సీపీఎం పార్టీ ప్రచారం




**బొబ్బిలి, ఏప్రిల్ : మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం ఆదానితో చేసుకున్న సెకి ఒప్పందం లో 25 సంవత్సరాలు కరెంటు చార్జీలు పెరగడం స్మార్ట్ మీటర్లు ప్రమాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన టిడిపి కూటమి ప్రభుత్వం అదే ఒప్పందాన్ని నేడు అమలు చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. శంకర్రావు అన్నారు. బొబ్బిలి 30 వ వార్డులో మా ఇంటికి స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని కరెంటు చార్జీలు తగ్గించాలని ప్రచారం చేస్తూ ఇంటింటికి స్టిక్కర్లు అంటించారు. ప్రజలందరూ స్మార్ట్ మీటర్లు బిగించడాని తీవ్రంగా వ్యతిరేకించాలని కరెంటు చార్జీలు తగ్గించే విధంగా ప్రజలు పోరాటాల్లోకి రావాలని ప్రజలకు పిలుపును ఇచ్చారు. గత ప్రభుత్వం ఆదానితో చేసుకున్న సెకి ఒప్పందం వలన ప్రజలపై లక్ష కోట్లకు పైగా కరెంటు చార్జీలు భారం పడుతుందని అన్నారు. ఆదానీపై అమెరికా కోర్టులో గత ప్రభుత్వం లో పెద్దలకు 1750 కోట్లు లంచాలు చెల్లించినట్లు కోర్టులో కేసు నమోదు అయితే ఆ కేసు నుండి ఆదానిని రక్షించడానికి కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో లోపాకారి ఒప్పందం చేసుకొని దేశానికి మన రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో పరస్పరం కత్తులు దూసుకుంటున్న టిడిపి వైసిపి పార్టీలు ఈ విషయంలో ఆదానిని రక్షించడానికి కూటమి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పై చర్యలు తీసుకుంటే ఆదానిపైన తీసుకోవలసి వస్తుందని ఈ ఒప్పందంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ప్రజలను పీడించుకు తినే విషయంలోనూ పెట్టుబడిదారులను రచించడంలోనూ ఇద్దరూ ఒకటేనని తేలిపోయిందని అన్నారు. కరెంటు చార్జీల భారంపై ప్రజలు చైతన్యవంతులై పెరుగుతున్న చార్జీలను అడ్డుకోవడానికి సిద్ధపడాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ గోపాల్ బి. యుగంధర్, జి. గౌరీ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ కోట దుర్గ అమ్మవారి కి సుమారు 25గ్రాముల బంగారు వస్తువులు అందజేత



**పాలకొండ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వహణధికారి వి వి సూర్య నారాయణ, ప్రధాన ఆర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ తెలిపారు. విశాఖపట్నం కు చెందిన సాయి కుమార్ దంప తులు శ్రీ అమ్మవారికి సుమారు 26 గ్రాముల బరువు గల బంగారు పుస్తుల తాడు మరియు రెండు మంగళ సూత్రములు సమర్పిం చారు. ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కి ఆలకరించారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ వేమకోటి వున్నారు.

# ఉపాధిహామీ ఏపీఓ బాధ్యతలు స్వీకరణ

**నెల్లిమర్ల, ఏప్రిల్, మేజర్ న్యూస్:** ఉపాధిహామీ పథకం మండల ఏపీఓగా చప్పా రామా రావు శుక్రవారం బాధ్యతలు స్వీక రించారు. గజపతినగరం నుంచి ఆయన ఇక్కడికి విచ్చేశారు. అలాగే ఇంజనీరింగ్ కన్సల్టెంట్ గా యుగేష్ బదిలీపై ఇక్కడికి విచ్చే శారు. వారితో పాటు నలుగురు కొత్త టెక్నికల్ అసిస్టెంట్లు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏపీఓ, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ బొండపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు.

# రాములోరి కళ్యాణానికి అంతా సిద్ధం

**కొత్తవలస ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:** రానున్న శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాములోరి కళ్యాణ వేడుకలకు కొత్తవలస మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు శ్రీకారం చుట్టారు. సీతారాముల కల్యాణ వేడుకల్లో భాగంగా రామలిం గాపురం. మంగళ పాలెం. నిమ్మలపాలెం. తుమ్మకపల్లి. కొత్త సుంకరపాలెం తదితర గ్రామాలలో చిన్న పెద్ద అందరు కలిసి సాస్రోక్తకంగా వేద పండితులచే పందిరి రాటలు వేసి సందడి చేశారు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆయా గ్రామాల్లోని ప్రజలు సన్నహాలు చేస్తున్నారు.

# ఘనంగా రామాలయ ప్రతిష్ట కార్యక్రమం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** మండలంలోని వెల్దురు పంచాయతీ కిలుగు పేట గ్రామంలో రామాలయ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన పెద్దలు, కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో రూ.1.50 కోట్ల వ్యయంతో ఆలియా నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శంకుస్థాపన కార్యక్రమానికి ప్రత్యేక శిలలను తెప్పించి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి పూజతో ప్రారంభమైన ఈ కార్యక్రమం పుణ్యా వచనం, మండపారాధన, ప్రత్యేక హెూమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. శిలలను ప్రతిష్టించే సమయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిష్ట నిర్వహించే కార్యక్రమంలో పసుపు కుంకాల తో పాటు పంచామృతాలను వేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా కోదండ రామాలయం తో పాటు కింద భాగంలో కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి




**బొబ్బిలిరూరల్, ఏప్రిల్ 4: మేజర్ న్యూస్:** వేసవి సందర్భంగా ఉపాధి వేతనదారుల కు వడ దెబ్బ తగలకుండా మౌళిక సదుపాయాల కల్పించాలని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని నారా యప్పవలస గ్రామంలో జరుగు తున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. అనం తరం ఉపాధి హామీ వేతన దారులు పనిలో అవగాహన మరియు వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేసారు. అలాగే వేతనదారుల కు ప్రతి రోజూ 300 రూపాయలు వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి నా దృష్టిలో పెట్టుకొని వేతనదారుల కు నీడ కల్పించాలని మరియు త్రాగు నీరు సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ అల్లు భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి, స్వచ్ఛ భారత్ మండలం కోఆర్డినేటర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 4: మేజర్ న్యూస్:** మండలము లోని ఎస్ కోట విశాఖ ప్రధాన రహదారి పై ఎల్ కోట పోలీసులు ఎస్ ఐ నవీన్ పడాల్ ఆధ్వర్య ములో వాహనాలను ముమ్మరంగా తనిఖీచేస్తున్నారు ముక్యంగా గంజాయి రవాణా అరికట్టడం పై ద్రుష్టి పెట్టి ఈ తనికీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు కార్స్ కమర్షియల్ వెహికల్ అలాగే ద్విచక్ర వాహనాలని ఎస్ ఐ అపి తణికి చేస్తున్నారు ఈ సందర్బంగా అయన వాహనదారుని లైసెన్స్ ఇన్సూరెన్స్ సి బుక్ ఇతర పేపర్స్ లేకుండా ప్రయాణం చేయవద్దని ఆలా ప్రయాణం చేస్తే అపరాధ రుసుము చెల్లించవలసి ఉంటుందని వాహన దారులకి సూచించారు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని లైసెన్స్ లేని వారికి మైనర్స్ కి వాహనాలు నడిపేందుకు ఇవ్వవద్దన్నారు మాదక ద్రవ్యాల అక్రమ రావానాకి పాల్పయితే శిక్షలు తప్పవని స్మగ్లర్లను హెచ్చరించారు ఈ తనికీలలో ఏ ఎస్ ఐ శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో నిరుద్యోగ యువతకు పెద్దపీట- మండలటిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్



నక్కపల్లి:కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు అమలు చేస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసికోవాలని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు.దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం క్రింద గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో ఉపాధి కల్పించడం కొరకు శిక్షణలు ఇప్పించి వారికి ఉద్యోగ అవకాశం కల్పించడం కొరకు యువతీ యువకులకు ఒక క్యూఆర్ కోడ్ ద్వారా వారి యెక్క వివరాలు నమోదు చేసుకున్నట్లయితే నేరుగా సీడాప్ (నైపుణ్య అభివృద్ధి మరియు ఉపాధి కల్పన సంస్థ) వారు ఇంటర్వ్యూలో సెలెక్ట్ చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని కొప్పిశెట్టి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఐటీ,ఆటోమేటివ్,లాజిస్టిక్స్,ఎలక్ట్రానిక్ %&%హార్డ్ వేర్,టూరిజం అండ్ హాస్పిటాలిటీ క్యాపిటల్ గూడ్స్ మొదలగు రంగాల్లో శిక్షణ ఇచ్చిన తర్వాత నెలకు రూ 12000నుండి రూ 18000లు వరకూ జీతంతో ఉపాధి కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.నక్కపల్లి మండలంలో గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నక్కపల్లి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. ఈ నెల 8 వ తేది నుండి పాయకరావుపేట నియోజకవర్గానికి సంబందించిన ఇంటర్వ్యూలు యలమంచిలి ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతుతాయని ఆయన తెలిపారు.

# జీవీఎంసీ అవిశ్వాసం పై జన సేన ది ఒకటే మాట

## పవన్ మాటే శిరోధార్యం. జన సేన కార్పొరేటర్ల నిర్ణయం

విశాఖపట్నం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: జీవీఎంసీ మేయర్ అవిశ్వాసం పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్ మాటే మాకు శిరోధార్యం అని జన సేన పీ ఏ సీ సభ్యులు కోన తాతరావు అన్నారు. శుక్రవారం జనసేన నగర కార్యాలయంలో 11 మంది కార్పొరేటర్లు తో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో కార్పొరేటర్లతో జనసేన అధ్యక్షులు పవన్ తో ప్రత్యేక సమావేశం వుంటుందన్నారు. తమ అధ్యక్షులు వారి అభిప్రాయమే కార్పొరేటర్ల అభిప్రాయం గా స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాలు తో జీవీఎంసీ కౌన్సిల్ మా విధానం ఉంటుందన్నారు. కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మాటకు మా కార్పొరేటర్లు అంతా కట్టుబడి ఉంటామన్నారు. అవిశ్వాసంలో మా మద్దతు తుది నిర్ణయం పవన్ కళ్యాణ్ దేనన్నారు. జీవీఎంసీ కౌన్సిల్ అవిశ్వాసం పై భీన్న అభిప్రాయాలు లేకుండా ఒకే తాటి పై ఉంటామని చెప్పారు. జనసేన పార్టీ మొత్తం కార్పొరేటర్లు మరియు ఎక్స్ ఆ ఫిసియో మెంబర్లు కలిపి 14మంది ఉన్నామని వివరించారు. కార్పొరేటర్ మూర్తి యాదవ్ మాట్లాడుతూ వైసిపి కబంధ హస్తాలులో చిక్కుకున్న జీవీఎంసీని కాపాడే బాధ్యత కూటమి ప్రభుత్వం పై



ఉందన్నారు. టీడీఆర్ లను దోచుకున్న మేయర్, షాడో మేయర్ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విశాఖ నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. క్యాంప్ రాజకీయాలకు మా పార్టీ దూరంగా వుంటుందన్నారు. పవన్ కళ్యాణ్ కలిసిన వెంటనే తమ నిర్ణయం బయటపెడతాం. కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ జీవీఎంసీ నీ దోపిడి చేసి దోచుకున్న నాయకులు కు బుద్ధి చెప్పే శక్తి కూటమి ప్రభుత్వం పై ఉందన్నారు. తమ పార్టీ లో కుమ్ములాటలకు తావు లేకుండా మా నాయకుడు పవన్ కళ్యాణ్ మాట, మా మాట ఒక్కటేనని చెప్పారు. జీవీఎంసీ మేయర్ పీఠం పై అధిష్టానం మాటకి కట్టుబడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు , కార్పొరేటర్ లు గోవిందరెడ్డి , ఉష శ్రీ , పూర్ణశ్రీ సురేష్ తో పాటు శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఎత్నిక్ డే

### వైస్ ఛాన్సెలర్ ఆచార్య. జి. పి. రాజశేఖర్

విశాఖపట్నం మేజర్న్యూస్:సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ సిస్టం ఇంజనీరింగ్ విభాగంలో ఎత్నిక్ డే నిర్వహించారు. శుక్రవారం విభాగంలో విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ వస్త్రధారణలో ఎత్నిక్ డే వేడుకలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఏ.యూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్‌లి హాజరై విద్యార్థులను అభినందించారు. మన సంస్కృతులను, సాంప్రదాయాలను అనుసంధానం చేస్తూ ప్రజలందరిని ఐక్యం చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. విద్యార్థులకు స్వయంగా వైస్ ఛాన్సలర్ కవిత చదివి వినిపించారు. అనంతరం విభాగ విద్యార్థులు పరిశోధకులతో ఆయన ముచ్చటించారు. పరిశోధకులు తాము చేస్తున్న పరిశోధనలను వైస్ ఛాన్సలర్ కు వివరించారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడుతూ వారు ఇంటర్న్ షిప్ చేస్తున్న విధానం, అంశాలు అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ .ఆచార్య జి.శశిభూషణరావు,విభాగాధిపతి ఆచార్య కె. వెంకట రావు, ఆచార్య శశి, ఆచార్య లావణ్యదేవి, ఆచార్య వల్లికుమారి, విభాగాచార్యులు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలను పట్టించుకోని అధికారులు

సూర్య ప్రతినిధి, విశాఖపట్నం



పూర్ణ మార్కెట్ జంక్షన్ బౌడారా రోడ్డు లోని ఒక భవనం కి అనుకుని ఉన్న మంచి నీళ్ళ ట్యాంక్, జ్యూస్ కౌంటర్ , స్వీట్ బండి ట్రాఫిక్ కి అంతరాయంగా ఉన్నాయి అంటూ గతం లో జీవిఎంసీ అధికారులు తొలగించే ప్రయత్నం చేశారు. నాడు బాధితులు హై కోర్ట్ ని ఆశ్రయించారు గౌరవ న్యాయస్థానం ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దు అని యథాస్థితి ని కొనసాగించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం జీవీఎంసీ మరియు పోలీస్ సిబ్బంది కలిసి ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం లేనప్పటికీ మరోపక్క న్యాయ స్థానం ఆదేశాలు ఉన్నపట్టికి అక్కడ ఉన్న మంచినీళ్ళు ట్యాంక్, జ్యూస్ కౌంటర్ , స్వీట్ బండి మరియు ఇతర స్టాల్స్ ని ఉద్దేశపూర్వకంగా తొలగించి ధ్వంసం చేసే ప్రయత్నం చేశారు . కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ జీవీఎంసీ, పోలీసు అధికారులు వ్యవహరించిన తీరును వ్యాపారులు తప్పు పడుతున్నారు. ఇది ముమ్మాటికీ కోర్టు ధిక్కారమే అవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# వైవిధ్యతను ఏకం చేసేది ప్రజాస్వామ్యం

### జె న్ యూ ప్రొఫెసర్ డా. శీ త ల్ శర్మ...

వైవిధ్యతను ఏకం చేసేది ప్రజాస్వామ్యమని జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ న్యూఢిల్లీ సెంటర్ ఫర్ యూరోపియన్ స్టడీస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శీతల్ శర్మ అన్నారు ఆంధ్ర విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ యూరోపియన్ యూనియన్ సహకారంతో ఇనిస్టిట్యూట్ ఫర్ డెమోక్రటిక్ ఎంగేజ్మెంట్ అండ్ అకౌంట్ సమన్వయంతో నిర్వహించిన ఒకరోజు అంతర్జాతీయ సదస్సు భారత్- యూరప్ దేశాలలో ప్రజాస్వామ్యం వైవిధ్యత మార్పులు ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి భాగస్వామ్యం జవాబుదారితనం పరిపాలనలో ఉండాలని సూచించారు సాధికారత అనేది మన చేతుల్లోనే ఉంటుంది అనే విషయాన్ని గుర్తిరగాలని చెప్పారు. కేయూ పొలిటికల్ సైన్స్ విభాగ విశ్రాంత ఆచార్యులు కే రవి మాట్లాడుతూ 450 సంవత్సరాల నుంచి ప్రజాస్వామ్యం ఉందని చెప్పారు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో ప్రజాస్వామ్యం అమలు కావడం లేదని కేవలం మూడోవంతు దేశాల్లో మాత్రమే ప్రజాస్వామ్యం ఉన్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని యూరప్ దేశాలు పెంపొందించే దిశగా కృషి చేస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యం సాధన వెనక ఎన్నో త్యాగాలు ఉంటాయని విషయాన్ని మర్చిపోకూడదని చెప్పారు భారత యూరప్ దేశాల మధ్య ఉన్న సారు పేదలను వైవిద్యాతలను ఆచార్య వ్యవహారాలను వివరించారు భారత్లో అధికారికంగా 14 భాషలు ఉండగా 1650 కి పైగా భాషలు వాడుకలో ఉన్నాయని చెప్పారు. సంస్కృతుల సారూప్యత వివరించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం



పూర్వపకులపతి ఆచార్య ఏ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల సునీత విలియమ్స్ పాత్రికేయలతో మాట్లాడుతూ భారతదేశం ఎంతో సుందరంగా ఉంటుందని ఇది ఒక పెద్ద ప్రజాస్వామిక దేశమని చెప్పిన సందర్భాన్ని వివరించారు.సదస్సు కన్వీనర్ ఆచార్య పేటేటి ప్రేమానందం మాట్లాడుతూ సదస్సు ముఖ్య ఉద్దేశాన్ని ప్రాధాన్యతను వివరించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలుస్తోందని తెలిపారు. దశాబ్దాలుగా ప్రజాస్వామ్య విలువలను అన్ని రంగాలలో మనం కలిగి ఉన్నామని అన్నారు. దీన్నే పరిరక్షిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు భాష సాహిత్యం సామాజిక మార్పులు చాలా కీలకంగా నిలుస్తాయని అన్నారు కార్యక్రమంలో రీజనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ టీ అనిల్ కుమార్ సదస్సు కో కన్వీనర్ డాక్టర్ షేక్ సులేమా డాక్టర్ నాగరాజు, డాక్టర్ కి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భం సదస్సు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

# 8 నుంచి డిఆర్ఎం ఇంటర్ డిపార్ట్మెంటల్ స్పోర్ట్స్ మేళా ప్రారంభం

విశాఖపట్నం మేజర్న్యూస్:ఈనెల 8వ తేదీ నుంచి డిఆర్ఎం ఇంటర్ డిపార్ట్మెంటల్ స్పోర్ట్స్ మేళా ప్రారంభం కాబోతుంది. ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ వారు నిర్వహించే ఈ స్పోర్ట్స్ మేళా ఏప్రిల్ 8వ తారీఖున ప్రారంభమై 30 తేదీ వరకు నిర్వహించనున్నారు. వివిధ విభాగాలకు చెందిన రైల్వే ఉద్యోగులు 12 ఈవెంట్లలో పాల్గొనున్నారు వీటిలో ప్రత్యేకంగా పురుషుల కోసం ఏడు ఈవెంట్లను నిర్వహించనున్నారు. అరకు, దామంజోడి, కోరాపుట్, కిరం డూల్, బచ్చేలి, రాయగడ, పలాస, శ్రీకాకుళం తదితర ప్రాంతాల నుంచి సిబ్బందితో సహా మొత్తం 19 బృందాలు పాల్గొంటాయి. ఈ స్పోర్ట్స్ మేలా యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగులలోని క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడం ప్రతిభవంతులైన వ్యక్తుల్ని గుర్తించడం జరుగుతుంది. ఈ క్రీడలలో ముఖ్యంగా పురుషుల కోసం ఫుట్ బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, వెయిట్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, బాడీ బిల్డింగ్, లాన్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్ మరియు క్రికెట్ ఉంటుంది అలాగే మహిళలకు టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, క్యారమ్స్, క్రికెట్, మరియు టగ్ ఆఫ్ వార్ ఉంటుంది. ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనే విభాగాల్లో మెడికల్ డిపార్ట్మెంట్ ఆపరేటింగ్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కమర్షియల్




డిపార్ట్మెంట్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మెకానికల్ డిపార్ట్మెంట్ పర్సనల్ డిపార్ట్మెంట్ కన్స్ట్రక్షన్ డిపార్ట్మెంట్ టెలికాం డిపార్ట్మెంట్ మెకానికల్ డిపార్ట్మెంట్ ఎలక్ట్రికల్ ఓపి డిపార్ట్మెంట్ టి డి ఆర్ డిపార్ట్మెంట్ ఆర్పీఎఫ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ తరఫునుంచి ఔత్సాహిక ఉద్యోగులు పాల్గొంటారు, ఈ సందర్భంగా శుక్రవారం డిఆర్ఎం ఆఫీస్ లో గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో డివిజనల్ రైల్వే మేనేజర్, వాల్తేర్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ లలిత్ మోహ్రాతో పాటు శ్రీ మనోజ్ కుమార్ సాహు, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీ ప్రవీణ్ భాటి, జాయింట్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి అవినాష్ శ్రీ కురీ మరియు ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అథారిటీ జనరల్ సెక్రెటరీ రెడ్డి శ్రీనివాసరావు తదితర రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉండకూడదు

### ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ



**పార్వతీపురం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంతాలలో వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పార్వతీపురం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఛాంబరులో పీఎం జన్ మన్, గిరి ప్రాంతాల్లో వేసవిలో తాగునీటి సరఫరాపై ఆయా శాఖల అధికారులతో పీఓ సమీక్షించారు. పీఎం జన్ మన్ పథకం కింద మంజూరైన గృహాలను సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. ముఖ్యంగా చివరి దశలో ఉన్న గృహాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని అన్నారు. ప్రభుత్వం బీసీ,ఎస్సిలకు రూ.50,000/-లు, ఎస్టీలకు రూ.75,000/-లు, పీవీటీజీలకు రూ.1,00,000/-లు అదనపు ఆర్ధిక సహాయాన్ని ప్రకటించిన సంగతిని లబ్ధిదారులకు అవగాహన కల్పించి, త్వరితగతిన నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే గృహ నిర్మాణాలు జరిగే ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఆ దిశగా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని పీఓ స్పష్టం చేశారు. వేసవి కావడంతో గిరి ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సమస్య ఉండరాదని, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని, క్రమం తప్పకుండా క్లోరినేషన్ జరగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్, గృహనిర్మాణ సంస్థ పథక సంచాలకులు పి.ధర్మచంద్రారెడ్డి, ఐటీడిఏ ఏపీఓ మురళీధర్,గృహ నిర్మాణ సంస్థ,గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్య నిర్వాహక, ఉప కార్యనిర్వాహక,సహాయఇ ంజినీర్లు, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**బలిచి పేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:** పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర బలిజిపేట మండలం గంగాడ గ్రామంలోని దళిత వాడకు వెళ్లి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కూర్చొని అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను తెలుసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా తాను అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ముందుంటానని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. తాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నట్టు అక్కడ మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, నీటి సరఫరా విభాగం అధికారులతో అక్కడికక్కడే ఎమ్మెల్యే మాట్లాడి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. ఆరు లక్షలతో దళితవాడకు ఇంటింటి కుళాయిలు వేయాలని ఆయన ఆదేశించారు. అక్కడి స్మశాన వాటికకు రహదారి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రధాన వీధిలో రూ.50 లక్షలతో పక్కా రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామన్నారు. గ్రామంలోని ఎస్సీ వీధిలో 100 గృహాలు ఉన్నప్పటికీ నేటి వరకు పైపులు లేకుండా ఎలా నీటి సరఫరా చేశారని అధికారులపై మండిపడ్డారు

## క్రాస్ ప్రోగ్రాంలో బోర్లకు మరమ్మతులు



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:** క్రాస్ ప్రోగ్రాంలో భాగంగా గుమ్మలక్ష్మీపురంలో నాలుగు బోర్లకు మరమ్మతులు చేయించడం జరిగిందని సర్పంచు బి.గౌరీ శంకర్రావు తెలిపారు.ఈ మేరకు పంచాయతీలో సుందరయ్య కాలనీ, ఆర్టీసీ కాంప్లెక్స్, శివాలయం వెనక పెంకుటిల్లు కాలనీ మరియు సచివాలయం పరిధిలో మరమ్మతులను చేయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెకానిక్లు రాజు,కుమారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**గుమ్మలక్ష్మీ పురం, ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవరం అధ్యక్షతన బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శ్రీవారు మాట్లాడుతూ, విద్యార్థులకు బాబు జగ్జీవన్ రామ్ గురించి ఆయన చేసినటువంటి విశేష సేవలు గురించి రాజకీయ సేవలు గురించి స్వాతంత్ర ఉద్యమంలో ఆయన చేసినటువంటి కృషి గురించి తెలియజేసారు. అలాగే మహిళా హక్కుల గురించి అదే విధంగా అనగదొక్కబడిన వర్గాలకు ఆయన చేసినటువంటి సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామయ్య మాట్లాడుతూ, బాబు జగ్జీవన రామ్ ఆదర్శనీయులు అనీ, ప్రతి విద్యార్థి ఆయనను ఆదర్శ వ్యక్తిగా తీసుకుని దేశానికి ఎనలేని కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ వి. కల్పన, ఎన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏ.శ్రీవాణి, తదితర అధ్యాపకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కిశోర్ బాలికలకు అవగాహన



**పాలకొండ, ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ :** కిశోర్ బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై ఉమెన్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరపేట అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పించారు. చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శి బలివాడ సంధ్యారాణి మాట్లాడుతూ బాల్య వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా బాలికలకు ఎవరి నుంచి అయినా అసభ్యకరంగా ప్రవర్తించినా వెంటనే ఇంటిలోని పెద్దలకు తెలియజేయాలన్నారు. తల్లులు కూడా తమ ఆడ పిల్లలకు ఎలా జాగ్రత్తలు చెబుతారో.. అదే విధంగా మగ పిల్లలకు కూడా చెప్పాలని సూచించారు. కిశోర బాలికల విషయంలో తల్లిదండ్రులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు




## త్వరలో పంచాయితీ వనరుల కేంద్రం సిద్ధం

### కావాలి: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** జిల్లా ప్రధాన కేంద్రంలో ఏర్పాటుకాబోయే జిల్లా పంచాయతీ వనరుల కేంద్రాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి సిద్ధం చేయాలని జిల్లా కలక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ గుత్తేదారుని ఆదేశించారు. స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ప్రక్కన రూ. 200 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించబోయే జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం స్థలాన్ని కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే జిల్లాలో వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా ఉంటుందని, అదేవిధంగా ఇతర ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహించు కోవచ్చని పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీర్లకు కలెక్టర్ తెలిపారు. అందుకే వీలైనంత త్వరగా భవన నిర్మాణ పనులను ప్రారంభించి అప్పగించాలని సూచించారు. ఏడాదిలోగా భవనం పూర్తిచేయాల్సి ఉన్నప్పటికీ, ఈ ఏడాది చివరి నాటికి భవనాన్ని నిర్మించి అందించాలని కలెక్టర్ గుత్తేదారుని ఆదేశించారు. తొలుత భవన నిర్మాణ స్థలాన్ని సందర్శించి, గదుల మార్కింగులను పరిశీలించిన ఆయన భవన నిర్మాణ వివరాలను సంబంధిత ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు.

దాదాపు 8,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ కేంద్రాన్ని నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ఆదేశించారు. పనుల్లో రాజీ పడవద్దని, శాస్వతంగా నిలిచేలా భవన నిర్మాణ పనులను చేపట్టాలని గుత్తదారుని కోరారు.ఈ సందర్భన కార్యక్రమంలో జిల్లా కలక్టర్ తో పాటు పంచాయతీ రాజ్ శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వి.సన్యాసిరావు, మండల ఇంజనీరింగ్ అధికారి గంటా చంద్రమౌళి, ఎస్.ఎస్. లాజిస్టిక్స్ కాంట్రాక్టర్ సురేష్, ఇతర ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి




**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ :** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో విద్యారంగం సంక్షోభంలో ఉందని,అశాస్త్రీయ భావాలతో విద్యార్థులు మనస్సు విచ్ఛిన్నమైన విద్యా వ్యవస్థను కాషాయకరణ చేస్తున్నారని అన్నారు. కడప జిల్లా వేదికగా ఈ నెల 26,27,28 తేదీల్లో జరగనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల సమస్యలపై అలుపెరిగిన పోరాటాలు నిర్వహణలో ఏఐఎస్ఎఫ్ ముందుంది అన్నారు.విద్యార్థుల గుండె చప్పుడు ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. అలాగే భవిష్యత్తులో జరగబోయే విద్యా వ్యతిరేక పోరాటాలు గురించి జరగబోయే తరగతులు ఒక వేదిక కాబోతున్నాయి అన్నారు.కావున విద్యావేత్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు,అందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు బుజ్జి ,వికాస్,మనీ,సంతోష్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్






**గరుగుబిల్లి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన రంగాలతో ఉజ్వల భవిష్యతు ఉండ బోతుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అభిప్రాయపడ్డారు.మండల పరిధిలోని ఉల్లిభద్ర సమీపంలోని డాక్టర్ వై.యస్.ఆర్.ఉద్యానవన కళాశాలలో ఖరీఫ్ పంటల సాగులో ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ అధ్య క్షతన శుక్రవారం సమావేశం జరి గింది.ఈసందర్భంగా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ నూతన పద్ధతులను అవలంభించి, లాభసాటి పంటల ద్వారా రైతులకు అధిక ఆదాయం సమకూరేలా ప్రణా ళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. తద్వారా రైతులను ప్రోత్సహిస్తూ, వారి జీవనోపాధులు మెరుగు పడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలో వరి పంటతో పాటు కంది, చిరుధాన్యాలు, నిమ్మగడ్డి వంటి వాటికి అనుకూలమని, కావున వాటిపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి అంతర పంటల దిశగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యంగా రాగి (రాగులు) పంటకు జిల్లాలో మంచి గిరాకీ ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని,నూతన పద్ధతు ల ద్వారా ఎకరాకు 10 క్వింటాళ్ల రాగులు దిగుబడి వచ్చేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. కాలానుగుణంగా పంటల మార్పిడి, పద్ధతులు ఉండాలని, అందుకు తగిన విధంగా రైతులకు శిక్షణ కార్యక్రమాలు, ఎక్స్ పోజర్ విజిట్స్, కొత్త విధానాలు అవలంభించడం వంటి వాటిపై రైతులను చైతన్య పరచాలన్నారు. ఇందుకు ప్రతి గ్రామం నుంచి ఆసక్తి, ఉత్సాహం ఉన్న రైతును ఎంపిక చేసుకుని,ఆ రైతు ద్వారా గ్రామంలోని ఇతర రైతులకు అవగాహన కల్పించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటా యని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా రైతులకు ఎప్పటికపుడు సమాచారాన్ని చేర వేయాలని, జూన్ మాసాంతంలోగా రైతులకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా సాగులో మెళకువలు, జీవామృతం వినియోగం, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, ఇతర పథకాలు వంటి వాటిపై వీడియో, రాత పూర్వక సమాచారాన్ని వాట్సాప్ నకు అనుసంధానిస్తామని కలెక్టర్ సూచించారు.రుతుపవనాలకు ముందు తక్కువ నీటి సాంద్రతతో రసాయనిక పద్ధతులు లేకుండా విభిన్న పంటల శ్రేణితో బలమైన అంకురోత్పత్తిని రైతులు పొంద వచ్చ ని, తద్వారా కరువు,చీడపీడలను పంటలు తట్టుకోగలవని,అలాగే అధిక దిగుబడి, ఆదాయం,లభిస్తుం దని కలెక్టర్ వివరించారు.ఈసమా వేశంలో జిల్లా వ్యవసాయ,ఉద్యా నవన, పశు సంవర్ధక అధికారులు కె. రాబర్ట్ పాల్, బి.మాధవి, డా.ఎస్. మన్మధరావు,జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా నీటి యాజమాన్య సంస్థల పథక సంచాలకులు సుధారాణి, కె.రామచంద్రరావు, కె వి కె శాస్త్రవేత్త శ్రీనివాసరాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారు లు, రైతు సేవా కేంద్రాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంబర పోలమాంబ అమ్మవారి జాతర ఆదాయం రూ.1.7 కోట్లు



**మక్కువ , ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** ఈ ఏడాది జరిగిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర ఆదాయ వివరాలను ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ శుక్రవారంనాడు వెల్లడించారు. ఈ ఏడాది జాతరాదాయం కోటి , ఏడు లక్షలు 44 వేల 975 రూపాయలు ఆదాయము దేవాదాయ శాఖకు వచ్చిందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది జాతర ఆదాయము 12 లక్షల ఒక వేయి , 542 రూపాయలు తగ్గినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు శీఘ్ర దర్శనం వంద రూపాయల టికెట్ ద్వారా 17 లక్షల 30 వేల రూపాయలు వచ్చింది. అలాగే ప్రత్యేక దర్శనం 20 రూపాయలు టికెట్ ద్వారా ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల రూపాయలు ఆదాయం వచ్చింది. కేశఖండన 40 రూపాయలు టికెట్ ద్వారా 78 వేల 960 రూపాయలు ఆదాయం వచ్చింది. మహా అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుండి విరాళాల రూపేణా తొమ్మిది లక్షల , 91 వేల 426 రూపాయలు ఆదాయం వచ్చింది. అలాగే లడ్డు ప్రసాదాలు 15 రూపాయలు అమ్మకాల ద్వారా ఏడు 77 వేల 555 రూపాయలు ఆదాయం వచ్చింది. పులిహోర ప్రసాదం 10 రూపాయలు అమ్మకాలు ద్వారా ఐదు లక్షల ,66 వేల 150 ఆదాయం వచ్చింది. కొబ్బరి చిప్పల వేలం ద్వారా ఐదు లక్షల రూపాయలు ఆదాయం వచ్చింది. చీరలు , రవికలు , ఇత్తడి సామాన్ల వేలం పాట ద్వారా మూడు లక్షల రెండు వేల రూపాయలు ఆదాయం వచ్చింది. తలనీలాలు వేలం పాట ద్వారా మూడు లక్షల ,37 వేల 600 రూపాయలు ఆదాయం వచ్చింది. వనం గుడి వద్ద దీపాలు అమ్ముకునేందుకు నిర్వహించిన వేలం పాట ద్వారా 70 వేల రూపాయలు ఆదాయం వచ్చింది. లామినేషన్ ఫోటోలు అమ్ముకునేందుకు నిర్వహించిన వేలం పాట ద్వారా లక్ష 52 వేల రూపాయలు ఆదాయం వచ్చింది. వనం గుడి , చదురు గుడిలో వద్ద ఏర్పాటుచేసిన హుండీల ద్వారా 45 లక్షల 11 వేల 284 రూపాయలు ఆదాయం వచ్చింది. వెరసి ఈ ఏడాది శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర కు కోటి ,ఏడు లక్షల , 44 వేల 975 రూపాయలు ఆదాయం వచ్చినట్టు ఆలయ అధికారి వివి సూర్యనారాయణ వెల్లడించారు.

# మన్యం జిల్లా కేంద్రంలో విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు కదం తొక్కారు






**పార్వతీపురం, ఏప్రియల్ 4, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ల ఎకరాలు భూమిని తెలంగాణ ప్రభుత్వం, ఐటీ కంపెనీ పేరుతో నాశనం చేస్తుంది. యూనివర్సిటీ విద్యార్థులు దీనిని వ్యతిరేకిస్తూ ధర్నా చేస్తున్నారు, విద్యార్థులపై కేసులు, అరెస్టులు, లాటి చార్జీలు, చెయ్యడం అన్యాయమని, విద్యార్థులకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు/కార్యదర్శి టి అఖిల్, కె. రాజు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి ఉంది, తెలంగాణ ప్రభుత్వం. ఆ భూమిని నాశనం చేస్తుంది. ఆ భూమిలో పర్యావరణాన్ని కాపాడే పెద్ద పెద్ద చెట్లు ఉన్నాయి. అలాగే ఎన్నో రకాల పక్షులు, జింకలు, నెమళ్ళు, జంతువులు ఉన్నాయి. ఆ ప్రాంతంలో ఎక్కువ ఆక్సిజన్ ఇచ్చే చెట్లు ఏవైనా ఉన్నాయంటే ఆ అడవి మాత్రమే. అడవిని కాపాడుకోవడం కోసం యూనివర్సిటీ విద్యార్థులు పోరాటం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులపై కేసులు పెట్టడం, లాఠీచార్యులు,అరెస్టులు చేస్తుంది. అయితే కోర్టు ఈ సమస్యపై స్టే ఇచ్చింది. కానీ విద్యార్థులపై ప్రభుత్వ వైఖరి సరైనది కాదని, పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని, యూనివర్సిటీ విద్యార్థులకు మద్దతుగా పార్వతీపురం లో నిరసన కార్యక్రమం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం పాత బస్టాండ్ నుండి ర్యాలీగా వచ్చి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద, నిరసన గా రాస్తారోకు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ సభ్యులు ఆదిత్య, అభి,సురేష్, మనీషా,విద్యార్థులు, పాల్గొనడం జరిగింది.

# బొబ్బిలి ఎఎంసీ చైర్మన్ వెంకట నాయుడుకు ఘన సన్మానం



**తెర్లాం ఏప్రిల్ 4( మేజర్ న్యూస్):** బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట నాయుడు కు స్థానిక వర్తక వ్యాపార సంఘాల వారు ఘనంగా సన్మానం చేశారు. గురువారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో అతనిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బాలాజీ ప్రసాదులు మాట్లాడుతూ బొబ్బిలి ప్రాంత రైతులకు వర్తక వ్యాపారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని మరింత అభివృద్ధి పథంలో ముందుకు రావాలని వారు తమ ఆకాంక్షను తెలియజేశారు. రానున్న రోజుల్లో ఇంకా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకున్నారు. అనంతరం సన్మాన గ్రహీత వెంకట నాయుడు మాట్లాడుతూ బొబ్బిలి నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు ఆశీసులతో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి సహాయ సహకారాలతో అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్య క్రమంలో వారితో పాటు స్థానిక వర్తక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం




**పార్వతీపురం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్** :అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ ద్యేయం అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు.శుక్రవారం సాయంత్రం పురపాలక సంఘం ఐదు, 8 వార్డుల్లో సీసీ రోడ్లు కాలువలకు ఆయన శంకుస్థాపన చేశారు ఆ రెండు వార్డులోని కొత్త వీధి పెద్దవీధి సాయిరాం కాలనీలో?11.35 లక్షలతో కాలువలు సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని ఎమ్మెల్యే వివరించారు సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యతీస్తూ ముందుకు వెళుతుందన్నారు పేద ప్రజల అభ్యున్నతి వారి సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది అలాగే సిసి రోడ్లు కాలువలు గృహ నిర్మాణం ఇతర అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే వివరించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలన అనుభవంతో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఇ శ్రీనివాసరావు, కౌన్సిలర్స్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోటరీ ఆద్వర్యంలో ఉచిత లివర్ స్కాన్ పరీక్షలు



**బొబ్బిలి, ఏప్రిల్ 4: మేజర్ న్యూస్:** బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు విలువచేసే లివర్ ఫైబ్రో స్కాన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు రోటరీ జిల్లా చైర్మన్, క్లబ్ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసన్ తెలియచేసారు.ఇందుకు సంబంధించి శుక్రవారం బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి చే కరపత్రాలను డి యెస్ పి కార్యాలయంలో విడుదల చేశారు. ఉచిత లివర్ పరీక్షలు ఈ నెల 10వ తేదీన ఉదయం 9.30 గంటలనుండి స్థానిక ఎన్ అర్ ఐ హాస్పిటల్ లోనిర్వహిస్తామన్నారు టైప్ టు మధుమేహం, ఊబకాయం, అధిక ట్రైగ్లిజరైడ్స్, మెటాలిక్ సింద్రోమ్ ,అధిక కొలెస్ట్రాల్, మద్యం సేవించే వారు,థైరాయిడ్ ఉన్నవారు తప్పనిసరిగా ఈ లివర్ ఫైబ్రో టెస్టులు చేయించుకోవాలన్నారుమ్ ఈ టెస్ట్ చేయించుకొనేవారు 3 గంటలు ముందు ఏమి తినకూడదని తెలియచేసారు. లివర్ సమస్యలు ఉన్నవారికి డాక్టర్ ఎన్ ఎల్ అభినయ్ ఎమ్ డి జనరల్ మెడిసిన్ చికిత్స అందిస్తారని తెలియచేసారు. వీరితో పాటు జెసి రాజు, శ్రీహరి,రామకృష్ణలు పాల్గొన్నారు.

## సంతపేటలో ఘనంగా వసంత నవరాత్రులు



**బొబ్బిలి, ఏప్రిల్ 4: మేజర్ న్యూస్:** మండలములోని సంతపేట గ్రామములో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరిశర్మ ఆధ్వర్యములో వసంత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు గురువారం రాత్రి గ్రామం లోని రామాలయంలో సీతారాములకు సామూహిక పత్రార్చన పూజను నిర్వహించారు అలాగే శుక్రవారం అంకురార్పణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమములో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనగా సీతారాముల గొప్పదాన్ని రామాయణ కథను శ్రీ హరి శర్మ వివరణాత్మకంగా తెలిపారు.

# సారు.. మా గ్రామాన్ని అభివృద్ధి చేయండి

### గత కొన్నేళ్లుగా మౌలిక సదుపాయాలు నోచుకోని గిరిజన గ్రామం


### పార్వతీపురం జిల్లాకు దగ్గరగా ఉన్న అభివృద్ధి కి నోచుకోలేదు



**పార్వతీపురం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** సారు మాగ్రామాన్ని అభివృద్ధి చేయరూ అని పార్వతీపురం మండలం పార్వతీపురం మన్యం జిల్లా సంగం వలస పంచాయతీ సీతంపేట గిరిజన ప్రజలు కోరుతున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, సి పి యం పార్టీ నాయకులు పి రాము మాట్లాడుతూ గిరిజన అభివృద్ధి కోసం పార్వతీపురం ఐ టి డి ఏ కార్యాలయం ను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసి గత కొన్ని సంవత్సరం లు అయినా ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారికి ఈ గ్రామం కనిపించడం లేదా అని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు.గ్రామం 40 సంవత్సరాల నుంచి డ్రైనేజీలు సిసి రోడ్లు కావాలని అప్పుడు నుంచి అనగా విజయనగరం జిల్లా ఉన్నప్పుడు నుంచి మా గ్రామానికి సౌకర్యాలు కలిగించలేదని ఎన్నిసార్లు చెప్పినా కలిగించడం లేదు ఇప్పటికైనా మా గ్రామానికి డ్రైనేజీ సిసి రోడ్లు అలాగని సంగం నుండి మా గ్రామం వరకు రోడ్డు ప్రారంభించాలని కోరుచున్నాము మా గ్రామానికి సెక్రెటరీ ఇంజనీర్ వచ్చే కొలతలు తీసుకున్నన్నారు.అయినా ఇప్పటివరకు ఏ పని చేయడం లేదు అని ఎన్నిసార్లు అడిగినా ఇటువంటి సమాధానం చెప్పడం లేదు అన్ని ఉన్నా సంఘం వలస కు స్మశానానికి కూడా 10 లక్షలు రూపాయలు సాంక్షన్ చేసి వేసి ఉన్నారు. మా గ్రామం అనగా సీతంపేట కు డ్రైనేజీలు లేదని చెప్పిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

ఇప్పుడు కైనా మా గ్రామానికి కావలసిన సౌకర్యాలు కలిగించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం సిపిఎం పార్టీ నాయకులు పి రాము గ్రామ కమిటీ నాయకులు మెలిక సత్యం తాడంగి సోములు మహిళా సంఘం నాయకురాలు పి వరాలు పంచాయతి కమిటీ నాయకురాలు తాడంగి పాపమ్మ తాడంగి బారసమ్మ మెలిక వద్దాయి తదితరులు హాజరయ్యారు.

## బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర హైవేల అభివృద్ధి కోసం రూ. 9 కోట్లు నిధులు మంజూరు: ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి ఏప్రిల్ 4: మేజర్ న్యూస్:**గత ప్రభుత్వ హయాంలో రోడ్లు గుంతలు, గోతులమయంగా మారి ప్రజలు ప్రయాణం చేయాలంటే నరకప్రాయంగా ఉండేదని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు మెరుగైన రహదారులు కల్పించాలనే సదుద్దేశంతో లిగౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు రూ860 కోట్లు నిధులని కేటాయించి రాష్ట్రంలో దాదాపు 20 వేల కి.మీ పైగా రోడ్ల మరమ్మత్తుల పనులు పూర్తి చేశారని తెలిపారు. అదే స్ఫూర్తి కొనసాగిస్తూ, రాష్ట్రంలో మరమ్మత్తులు చేయడానికి వీలులేని విధంగా పూర్తిగా ధ్వంసమైన సుమారు 1432 కి.మీ రహదారులను రూ600 కోట్లతో అభివృద్ధికి సంకల్పించారు.ఈ రహదారుల అభివృద్ధిలో భాగంగా గౌరవ ఎమ్మెల్యే బేబీ నాయన కృషితో బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో రాష్ట్ర హైవేలకు సంబంధించి 2 పనులకు గాను, రూ. 9 కోట్ల నిధులు కేటాయించారని చెప్పారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు




**బొబ్బిలి, ఏప్రిల్ 4: మేజర్ న్యూస్:** వేసవి సందర్భంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేందరం ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణ సిఐ కె. సతీష్ కుమార్ తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను, గవర్నమెంట్ ఆసుపత్రికి, మండల రెవెన్యూ ఆఫీసు, రిజిస్టర్ ఆఫీస్ లకు వచ్చిన వారికి అందుబాటులో ఉన్న విధముగా బొబ్బిలి పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రమును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## శ్మశాన వాటికలో షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ వసుంధర



**బొబ్బిలిరూరల్, ఏప్రిల్ 04: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం, ముత్తావలస గ్రామం పంచాయతీ పరిధిలోని కమ్మవలసలో జిల్లా పరిషత్ నిధుల తో మంజూరైన గ్రామ శ్మశాన వాటిక షెడ్ నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ పిల్లా వసుంధర శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ ఎంతో కాలంగా ఇలానే ఉన్న మన శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలనే కోరిక ఈ రోజుకు నెరవేరుతుందని చెప్పారు. ఇక్కడ ఉన్న మాజీ సర్పంచ్ కానీ, గ్రామ పెద్దలు కానీ, మా వార్డు మెంబర్స్ కాని, మనం అందరం ఏ పార్టీలో ఉన్న, అన్ని విధాలా గ్రామ అభివృద్ధి కోసం అందరం కట్టుబడి ఉండి, ఎవరి స్థాయిలో వాళ్ళ ప్రభుత్వం నుండి అనగా గౌరవ ఎమ్మెల్యే బేబినాయన, గౌరవ జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను, గౌరవ ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, గౌరవ ఎంపిపి శంభంగి లక్ష్మి వేణుగోపాల్ నాయుడు దగ్గర నుండి నిధులు సేకరించి గ్రామ అభివృద్ధి చేసుకుందామని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పెద్దలకు, ప్రజలకు గ్రామ యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో

# మెగా ఉచిత వైద్య శిబిరం




**పాలకొండ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** మండలం తంపటాపల్లి గ్రామంలో అమ్మ ఒడి అనాథ ఆశ్రమం 10వ వార్షికోత్సవం సందర్భంగా ఆశ్రమ ఆవరణములో శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంజీవ రక్ష ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయ హాస్పిటల్ చైర్మన్ దూబ పద్మావతి ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం సుమారు 200 మందికి క్షుణ్ణంగా పరిశీలన చేసి తగిన సూచనలు సలహాలు తెలిపారు అంతేకాకుండా తగు రక్త పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకొండ శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు ద్వారా అనేక పేదలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తుందన్నారు అంతేకాకుండా పేదలందరికీ అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల వైద్య పరీక్షలు అన్ని రకాల సర్జరీలు మా ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు అలాగే ఈ హెచ్ ఎస్ సేవలు, అన్ని రకాల ఇన్సూరెన్స్ లు ద్వారా కూడా వైద్యం అందిస్తున్నామని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇలాంటి వైద్య శిబిరాలు ప్రతీ మండలంలో ప్రతీ గ్రామంలో నిర్వహించి పేదలందరికీ శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 24/7 అందుబాటులో ఉంటుందని అన్నారు అనంతరం అమ్మ ఒడి అనాధాశ్రమంలో గల విద్యార్థిని విద్యార్థులకు విందును ఏర్పాటు చేసి వారి భవిష్యత్తులో మంచి స్థాయిని పొందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి శంకర్ ఎమర్జెన్సీ మెడిసిన్, డాక్టర్ వెలంగణి , గ్రామ పెద్దలు జాడ శ్రీధర్, బొమ్మాలి బాబ్జి, రాయి రామకృష్ణ, బత్తిని మోహన్, పొట్నూర్ రమేష్, రాజు, హాస్పిటల్ మేనేజర్ కనుగుల ధర్మ, అసిస్టెంట్ మేనేజర్ గూన రమేష్, పిఆర్వోలు రవి, శ్రీకాంత్, మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి మెడికల్ క్యాంపులు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించి అనేక పేద ప్రజలకు శ్రీ విజయ మల్టీస్పెషలిటీ ఆసుపత్రి వారు అందిస్తున్న వైద్య సేవలు ఎంతో అభినందన దాయకమని ఆశ్రమం నిర్వాహకులు తలియా ఆనంద్ పాల్, గురుబిల్లి రవికుమార్ ఆనందాన్ని వ్యక్తం చేశారు అంతేకాకుండా శ్రీ విజయ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నీ పూలమాలలతో, సాలువాలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు

# 7 నుంచి జూట్ మిల్లు పూర్తి స్థాయి నిర్వహణ




**నెల్లిమర్ల, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల జూట్ మిల్లు ఈనెల 7నుంచి పూర్తి స్థాయిలో నడుస్తుందని మిల్లు శ్రామిక సంఘం అధ్యక్షుడు చిక్కాల వెంకట గోవిందరావు అన్నారు. జూట్ మిల్లు ప్రధానగేటు వద్ద శుక్రవారం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నార కొరత కారణంగా గత జూన్ నెల నుంచి మిల్లు నిర్వహణ నిలిచిపోయిందని, తిరిగి గత 20 రోజులుగా మెయింటెనెన్స్ పనులతో మిల్లు తిరిగి తెరుచుకుందని ఆయన వివరించారు. మిల్లులో కార్మికులు విధులకు హాజరుకావాలని సూచించే సైరన్ శుక్రవారం నుంచి మోగుతుందని అన్నారు. సోమవారం నుంచి మూడు షిఫ్టులూ మిల్లు తిరుగుతుందని ఈ విషయాన్ని కార్మికులు గమనించాలని గోవిందరావు సూచించారు. అలాగే గతంలో పదవీ విరమణ చేసి అందుకున్న చెక్కులు తిరిగి యాజమాన్యానికి రిటర్న్ చేసిన వారికి సంబంధించి గ్రాట్యుటీ చెల్లింపులు వారానికి రూ.3 లక్షలు చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన వివరించారు. 2023, 2024 ఆర్థిక సంవత్స రాల్లో పదవీ విరమణ చేసిన కార్మికులకు జూన్ 15 నుంచి ఆర్థిక చెల్లింపులను చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన వివరించారు. పెరిగిన ఆగస్టు డిఎ 4.11 రూపాయిల చెల్లింపును కూడా ఇకపై అమలుచేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో చిక్కాల వెంకట గోవిందరావుతో పాటు, సంఘం నాయకులు బేతా అప్పారావు. సముద్రపు సత్యనారాయణ, సముద్రపు అప్పారావు, రెడ్డి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రూ.33 కోట్లతో ఉపాధిహామీ పథకం పనులు



**రామభద్రపురం, ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ :** ఈ ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో జాతీయ ఉపాధిహామీ పథకం కింద రూ.33 కోట్ల 56 లక్షలతో పనులు మ ంజూరైనట్టు ఏపీవో గొలగాని త్రినాధరావు తెలిపారు. మండల ఉపాదిహామీ పథకం కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఇందుకోసం 1381 పనులు చేపట్టన ఎన్నామన్నారు. వీటిలో ఫారంఫాండ్స్, షోక్ఫిట్స్, కంపోస్టు ఫిట్స్, కేటిల్ టబ్స్, హార్టికల్చర్ పనులు చేస్తామని అన్నారు. ఈ ఏడాది మండలంలో 7452 మంది వేతనదారులతో పనులు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 4200 మంది పనులు చేస్తున్నారన్నారు. కొలతలు పూర్తి చేసి ఎక్కువ సమయం కేటాయించడం ద్వారా వేతనదారులకు 290 నుంచి 307 రూపాయల వరకు కూలి వస్తుందని తెలిపారు. ఉదయం 6 నుంచి 10:30 వరకు, సాయంత్రం 4 నుంచి 6 వరకు రెండుపూటలా పనులు చేయాలని సూచించారు. ప్రస్తుతం అన్ని గ్రామ పంచాయ తీల్లో ఈ పనులు జరుగుతున్నాయన్నారు. పంచప్రాధాన్యతులుగా ఛానల్స్, ఫారంఫాండ్స్, పశువుల సాలలు, చెరువు పనులు, యావరేజ్ పేజ్ నిర్ణయించామని ఈ దిశగా కూలీలతో పన లు చేయిస్తున్నామని తెలిపారు.

## పనిచేయకపోతే తప్పుకోండి : ఎమ్మెల్యే బోనల



**బలిజిపేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:** పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బలిజిపేట మండలంలోని వంతరాం గ్రామ సచివాలయాన్ని శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సచివాలయంలో 14 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా ఒక్కరు మాత్రమే సచివాలయం ఉద్యోగి విధుల్లో ఉండడంతో ఆయన అక్కడి ఉద్యోగుల పనితీరుపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే ఆయన ఎంపీడీవో నగేష్‌తో ఫోన్ లో మాట్లాడి గైర్హాజరు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. విధులకు హాజరు కాని వారికి మెమోలు ఇవ్వాలని, ఈ విషయం ఉన్నతాధికారులతో మాట్లాడి తదుపరి చర్యలు చేపడతామని ఆయన ఎంపీడీవోకు తెలిపారు. పనిచేయని ఉద్యోగులను ఇక్కడ నుంచి వేరొక చోటకు పంపించేయాలని, ఇలాంటి ఉద్యోగుల వల్ల ప్రజలకు కీడు ఎక్కువగా జరుగుతుందన్నారు. ఉద్యోగుల హాజరు పట్టి అందుబాటులో లేదని వారం రోజులుగా ఉద్యోగుల హాజరు వివరాలను తనకు సాయంత్రంలోగా తెలియజేయాలని ఆయన ఎంపీడీవోకు ఆదేశించారు.

## జీవనోపాధి ద్వారా సుస్థిరమైన ఆర్థిక తోడ్పాటుకు రుణాలు మంజూరు



**గరుగుబిల్లి,ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** మహిళా సంఘాల సభ్యులకు సుస్థిర మైన ఆర్థిక తోడ్పాటు నిమిత్తం జీవనోపాదుల కార్యక్రమంను ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుం దని జీవనోపాదుల కార్యక్రమం ప్రత్యేక అధికారి ఆర్ సి రాజు అన్నారు.మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో శుక్రవారం ఎన్యుమరేటర్ లు మరియు,స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రత్యేక అధికారి ఆర్ సి రాజు మాట్లా డుతూ గ్రామ పంచాయతీల్లో ఎన్యూ మేరేటర్ల ద్వారా జీవనోపాదుల కార్యక్రమమును అమలు చేయడం జరుగుతుందన్నారు.మండల వెలు గు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయు డు మాట్లాడుతూ జీవనోపాదుల కార్యక్రమము ద్వారా మహిళా సంఘాల సభ్యుల అభివృద్ధికి సంబంధించిన అవసరాలను గుర్తించడం జరుగుతుందన్నారు.ఈకార్య క్రమంలో వెలుగు సిసి చందాన తిరుపతిరావు,వివోఏ బొబ్బిలి జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల కొమ్మల తొలగింపు



**గరుగుబిల్లి,ఏప్రిల్ 4,మేజర్ న్యూస్:** గరుగుబిల్లి,నాగూరు విద్యుత్తు సబ్ స్టేషన్ల పరిధిలోని ఆయా గ్రామాలకు విద్యుత్తు సరఫరాకు అంతరాయ ము లేకుండా ఉండేందుకు మండల విద్యుత్ శాఖ అధికారులు తగు చర్యలు చేపడుతున్నారు. ఈమేరకు నాగూరు, గరుగుబిల్లి,విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని ఆయా గ్రామాలకు వెళుతున్న విద్యుత్తు లైన్ ల పరిధి లోని చెట్లు కొమ్మలను తొలగించడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీను వాసనాయుడు తెలిపారు. ప్రస్తుత వేసవికాలంలో గాలులు వీచే అవకాశం ఉన్నందున విద్యుత్ లైన్ ల పరిధిలోని చెట్లు కొమ్మలను తొలగించడం జరుగుతోందని ఏఈ శ్రీనువాసనాయుడు వెల్లడించారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఓపి, సదరం కేంద్రాలు

## ఆర్థోపెడిక్ విభాగంలో పేషెంట్స్ తో మాట్లాడి వారిలో ఆత్మస్థైర్యం నింపిన కలెక్టర్-జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం,ఏప్రిల్04, మేజర్ న్యూస్: ఆసుపత్రిలో ఉన్న చిన్న చిన్న సమస్యలు పరిష్కారం అయ్యాయని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. శుక్రవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆయన సందర్శించి సమీక్షించారు. సందర్శన అనంతరం వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఆసుపత్రి పై చిన్న చిన్న సమస్యలపై ఫిర్యాదులు అందాయని, ఆ సమస్యలు పరిశీలనకు సందర్శించగా ఆ సమస్యలు ప్రస్తుతం పరిష్కారం అయినట్లు చెప్పారు. కొన్ని మందులు అందుబాటులో లేవని ఫిర్యాదు లు రాగా మందులు అన్ని అందుబాటులో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఖాళీలు ఉండగా తన పరిధిలో ఉన్న వాటిని వారం రోజుల్లో ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. జిల్లాలో జిజిహెచ్ పెద్ద ఆసుపత్రి కావున వైద్యం నిమిత్తం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు వస్తుంటారని చెప్పారు. వైద్యం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చిన టెక్కలి ప్రాంతానికి చెందిన పోలా భాస్కరరావు అనే వ్యక్తిని ఎంతు నిమిత్తం వచ్చారని కలెక్టర్ అడుగగా ఊరిలో పడిపోయానని, టెక్కలి హాస్పిటల్ నుండి శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రి వచ్చినట్లు చెప్పారు. వచ్చిన తర్వాత ఇక్కడే రెండు శస్త్రచికిత్సలు చేసినట్లు కలెక్టర్ కు వివరించారు. శస్త్ర చికిత్సలు బాగా చేశారా లేదా అని పేషెంట్ ను అడుగగా బాగా చేసి చూసుకున్నట్లు తెలిపారు. మందులు యిస్తున్నది లేనిది ఆయన అడుగగా మందులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎముకల విభాన్ని సందర్శించి పేషెంట్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడిక్ విభాగంలోని పేషెంట్స్ తో మాట్లాడి వారిలో ఆత్మస్థైర్యం నింపారు. మరుగుదొడ్లు పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. రన్నింగ్ వాటర్ వస్తున్నది లేనిది పరిశీలించారు. కాంట్రాక్టు బేసిస్ సిబ్బంది గూర్చి ఆరా తీశారు. శానిటేషన్ డిసియస్ ఆర్ఎంఓ బాను ప్రకాష్ ను కలెక్టర్ అడుగగా సిబ్బంది చేస్తున్న పనులను వివరించగా సిబ్బంది అంతా సమయానికి వస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఓపి రిజిస్ట్రేషన్ ను సందర్శించి ఒక ఓపికి ఎంత సమయం పడుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ అడుగగా ఆర్థోలో మేల్, ఫిమేల్ వార్డులో పార్టీషన్ ఏర్పాటు చేయాలని చెప్పగా పార్టీషన్ ఏర్పాటు చేయాలి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. వాటర్ అదనంగా అవసరం



అవుతుందని సూపరింటెండెంట్ చెప్పగా ఒక బోర్ తీయించాలని ఎపిఎంఎస్ఐసిడి ఈఈని ఆదేశించారు. మార్చురి ఫ్లోరింగ్ పై చెప్పగా ఫ్లోరింగ్ అంతా క్రిందకు దిగిపోయిందని, మూడు నెలల వరకు సమయం పడుతుందని ఈఈ కలెక్టర్ కు వివరించారు. వేరే ప్రాంతానికి మార్చాలని చేప్పారు. పేషెంట్లకు భోజనాలు సరఫరా చేసే స్థలం, తదితర వాటిపై చర్చించారు. ఎంఆర్ఓ స్కానింగ్ వద్ద వాటర్ వస్తోందని చెప్పగా గ్రౌండ్ వాటర్ డిడిని పరిశీలించి రిపోర్ట్ అందజేయమని ఆదేశించారు. టెక్కలి నుండి వచ్చే రిఫరల్, నేరుగా వచ్చే పేషెంట్స్ జాబితా అందజేయాలని ఆర్ఎంఓ ను ఆదేశించారు. సదరం కేంద్రాన్ని సందర్శించి సర్టిఫికెట్లు పరిశీలనకు వచ్చే వారి వివరాలు అడిగి తెలుసుకొని ఒక్కొక్కరిని ఏ విధంగా పంపిస్తున్నారని అడుగగా విభాగాల వారీగా, క్రమ సంఖ్య వారీగా పంపుతున్నట్లు సూపరింటెండెంట్ షకీలా వివరించారు. వచ్చే వారికి తాగునీరు ఏర్పాటు చేయమని చెప్పగా ఏర్పాటు చేసినట్లు సూపరింటెండెంట్ చెప్పారు. తాగునీరు పాయింట్లు ఏర్పాటు చేశారు కాని నీరు లేదని, చిన్న చిన్న సమస్యలను రెక్టిఫై చేసుకోవాలని ఆదేశించారు. పలు సమస్యలపై చర్చించి సూచనలు జారీ చేశారు. ఈ సందర్శనలో సియస్ ఆర్ఎంఓ డాక్టర్ అనిత, డిసియస్ ఆర్ఓ డాక్టర్ సుభాషిని, సూపరింటెండెంట్ డాక్టర్ షకీలా, డాక్టర్ శ్రీదేవి, రిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటచలం, డిప్యూటి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, డాక్టర్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మహిళ కళాశాల నందు "ఏఐ టూల్స్ వాటి అప్లికేషన్స్" పై అతిథి ఉపన్యాసం



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్:

ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) నందు కంప్యూటర్ సైన్స్ మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం వారు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలపై గెస్ట్ లెక్చర్ సిరీస్లో భాగంగా "ఏఐ టూల్స్ మరియు వాటి అప్లికేషన్స్" పై ఒక అతిథి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. శంకరనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అని,కొత్త టెక్నాలజీలు తెలుసుకొనే అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు.తరువాత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి.ఎం.ఆర్.ఐ.టి నుంచి సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ .సిహెచ్. విశ్వనాథ శర్మ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -నేటి కాలంలో కృత్రిమ మేధస్సు యొక్క ప్రాముఖ్యతను ఎంతో ఉందని, అన్ని రంగాలలో ఏఐ అనువర్తనం జరుగుతోందని, టెక్నాలజీ ఈ మేధస్సుకు వెన్నెముకగా ఉందని పేర్కొన్నారు. ఏఐ టెక్నాలజీని ఎందుకు నేర్చుకోవాలో, అలాగే వివిధ అనువర్తన రంగాలలో కెరీర్ నిర్మించుకోవడానికి ఏమి ఎంచుకోవాలో ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ ఉపన్యాసకులు శ్రీమతి ఐ.శ్రీలక్ష్మి, డాక్టర్ ఎస్. వాణికుమారి, శ్రీమతి వి.శైలజ, శ్రీమతి ఎస్. మాధవిలత, మరియు శ్రీమతి ఎస్. పూర్ణిమ మరియు కళాశాలలోని అధ్యాపకులు, విద్యార్థినిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# 'ఉత్తరాంధ్ర' సాఫ్ట్ వేర్ కంపెనీలకు అనుకూలం

ఆమదాలవలస, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్

ఆమదాలవలస ఎమ్మెల్యే, అసెంబ్లీ పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ లో గూగుల్ ఆఫీస్ ను సందర్శించారు. ప్రస్తుత కాలంలో సాఫ్ట్ వేర్ రంగంలో అత్యంత క్రియాశీలంగా, వేగంగా దూసుకుపోతున్న ఎ.ఐ టెక్నాలజీ విశిష్టత కోసం గూగుల్ కంపెనీ సీనియర్ డైరెక్టర్ తో చర్చించారు. ఎ.ఐ టెక్నాలజీని ఉపయోగించుకుని రాష్ట్రాన్ని విద్యా, వైద్య, సాఫ్ట్ వేర్ అన్ని రంగాల్లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకోవాలని దీనికి సంబంధించి ఇంజనీరింగ్, ఐటీ, ఎ. ఐ రంగాలు కోసం గూగుల్ కంపెనీకి చెందిన పలువురు నిపుణులతో మాట్లాడారు. సాఫ్ట్వేర్ రంగ ప్రాముఖ్యత, సాధిస్తున్న అభివృద్ధిని కొనియాడారు. తెలుగువారు సాఫ్ట్వేర్ రంగంలో అత్యంత కీలకమైన పదవుల్లో ఉండటానికి హర్షిస్తూ సీనియర్ డైరెక్టర్ లను కలుసుకొని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్ఆర్ఐలను



కలుసుకొని గత వైసీపీ ప్రభుత్వం సాఫ్ట్వేర్ రంగాన్ని ఆంధ్రప్రదేశ లో నాశనం చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని రకాలుగా సాఫ్ట్వేర్ కంపెనీలకి అనుకూలమైన వాతావరణ కల్పించారని తెలిపారు. పలు రకాలుగా సబ్సిడీలు అందజేస్తున్నారని, ఉత్తరాంధ్రలోని వైజాగ్ ప్రాంతం సాఫ్ట్వేర్ రంగానికి అనుకూలమైన ప్రాంతంగా ఉందని అన్నారు. విశాఖపట్నం సిటీలో ప్రస్తుతం కొన్ని సాఫ్ట్వేర్ కంపెనీలు ఉన్నాయంటే సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కృషితో నెలకొల్పడ్డాయని, భవిష్యత్తులో ఇంకా పూర్తిస్థాయిలో వీలైనంత ఎక్కువ సాఫ్ట్వేర్ కంపెనీలు ప్రారంభించాలని, ఆంధ్ర రాష్ట్ర యువతకి ఉపాధి కల్పించాలని ఎన్.ఆర్.ఐ విజ్ఞప్తి చేశారు.

### పదవీ బాధ్యతలు స్వీకరించిన

## పూజారి సత్యనారాయణ



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్:

APCNF DPM పూజారి సత్యనారాయణ ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు వెళ్లే ప్రక్రియ లో తాను కృషి చేస్తానని చెప్పడం జరిగినది.

### కొటారపల్లిలో ఘనంగా

## శ్రీరామనవమి ఉత్సవాలు..



నరసన్నపేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్: నరసన్నపేట మండలంలోని కొటారపల్లి శ్రీ కోదండరామ మందిరం 30వ వార్షికోత్సవాన్ని గ్రామ పెద్దలు, నేచర్ సేవ్ సొసైటీ సభ్యులు కోరుకొండ శాంతారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నవమి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆదివారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం నుండి మొదలయ్యే ఈ వార్షికోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరించి, పురోహితులు బంకుపల్లి రమేష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీరామ ఉత్సవ విగ్రహ ప్రతిష్టా మహొత్సవం, శ్రీరామ నామ యజ్ఞం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ పూజా కార్యక్రమాలకు అందరూ ఆహ్వానితులే.

## టెక్కలి ఆర్డీఓక మూకుమ్మడి గా పిర్యాదు చేసిన కర్లెమ్మ రైతులు.

కొత్తూరు ఏప్రిల్ 04(మేజర్ న్యూస్) కొత్తూరు1సచివాలయంలోసర్పంచ్ పడాల కృష్ణవేణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రీసర్వే గ్రామసభ లో కొత్తూరు, కర్లెమ్మ రైతులు భూ అక్రమాలు పై మూకుమ్మడిగా మండల రెవిన్యూ యంత్రాంగం పై పిర్యాదు చేశారు. గతంలో నిర్వహించిన సర్వేలో ఒకరి భూములు మరొకరి పేరున నమోదు చేశారని, కర్లెమ్మ సర్వేయర్, డెప్యూటీ తహసీల్దార్ పై పిర్యాదు చేశారు. రికార్డులు సరిచేయాలని అధికారులు చుట్టూ తిరుగుతున్నా పట్టించు కోవడం లేదని ఆర్డీఓ కృష్ణమూర్తి కి పలువురు రైతులు పిర్యాదు చేశారు. తమ భూములకు ముటేషన్ చేయాలని దరకాస్తు చేస్తే ఇంతవరకు చేయలేదని గేదెల మన్మధరావు పిర్యాదు చేశారు. సర్వే లో రెవిన్యూ అధికార్లు, వి యస్, వి ఆర్ ఓ లు అవకతవకలకు పాల్పడడం వలన భూ అవసరాలకు సంబంధించిన పనులు కావడం లేదని ఆర్డీఓ దగ్గర భాధిత రైతులు మొరపెట్టు కొన్నారు. కర్లెమ్మ రెవిన్యూ పరిధిలో గల 1200 ఏకారాల విస్తీర్ణం లో వెయ్యి ఎకరాల విస్తీర్ణం లో భారీ ఎత్తున అక్రమాలు జరిగినట్లు రైతులు వివరించారు. రైతులు గోడు విన్న తర్వాత ఆర్డీఓస్పందిస్తూ సంభదిత వి ఆర్ ఓ, వియస్ లను నిలదీసి ప్రశ్నించగా ఎటువంటి సమాధానం చెప్పలేక పోవడం తో ఆర్డీఓ వారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభల్లో కర్లెమ్మ రైతుల నుండి ఎన్ని ధరకాస్తులు వచ్చాయో చెప్పలేక పోయారు. అనంతరం గ్రామ సభలో ఆర్డీఓ మాట్లాడుతూ తన రెవిన్యూ పరిధిలో తొమ్మిది మండలాలు ఉండగా ఎనిమిది మండలాల్లో ఏ సమస్య రాదనీ మంత్రి గారి నియోజకవర్గం లో ఏ సమస్య రాదనీ అయితే కొత్తూరు మండలమే పెద్ద సమస్య గా మారిందని అన్నారు.కర్లెమ్మ అక్రమాల పై పిర్యాదులు తన దృష్టికి వచ్చాయని వీటిని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. కర్లెమ్మ సమస్య పరిష్కారం కోసం మండలంలోకష్టపడి పనిచేస్తున్న వి ఆర్ ఓ లు,వి యస్ లను కేటాయించి,పరిష్కారానికి ఈ దినం నుండే చర్యలు తీసుకొంటున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం చేపట్టిన సర్వే మంచిదేనని, అయితే డేటా ఎంట్రీ లో తప్పులు జరిగాయని, కొంత నష్టం జరిగిందన్నారు. కర్లెమ్మ లో రీ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కర్లెమ్మ అవకతవకలు పై వి యస్, వి ఆర్ ఓ, డెప్యూటీ తహసీల్దార్ పై విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. మండలం లో రీసర్వే కొత్తూరు, గురండి గ్రామాల్లో చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామసభ లో డెప్యూటీ తహసీల్దార్ భీమారావు, మండల సర్వేయర్ గవరయ్య, డివిజనల్ సర్వేయర్ పాల్గొన్నారు.

# పిల్లల్లో అసాధారణ ప్రవర్తన 'ఆటిజం' కావచ్చు

## - రెయిన్బో ఆసుపత్రి వైద్యులు



ఆరిలోవ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్

చూడటానికి సాధారణ పిల్లల్లాగే కనిపిస్తూ వయసుకు తగిన వికాసం లోపించినట్టు కనిపిస్తే అది అటీజం రోగంగా అనుమానించవచ్చని ఆరిలోవ రెయిన్బో చిల్డ్రన్ అస్పత్రి వైదులు తెలిపారు. త్వరగా రోగానిర్ధారణ జరిపి సత్వరమే 'వైద్యం అందిస్తే రుగ్మత' నుండి కాపాడవచ్చని రెయిన్బో పిల్లల వైద్య నిపుణులు తెలిపారు. శుక్రవారం ఆరిలోవ రెయిన్బో ఆధ్వర్యంలో ఆటీజం వారోత్సవం సందర్భంగా ఈ వ్యాధిపై అవగాహనా సదస్సు జరిగింది. సదస్సులో వైదులు మాట్లాడుతూ ప్రతి 68 మంది పిల్లలలో ఒకరు ఈ సమస్యతో బాధపడుతున్నారన్నారు. ఇతరులతో సమాచారం పంచుకోవడం ఎదుటివారి కళ్లలో కళ్లు కలిపి చూస్తూ మాట్లాడలేకపోడం, ఎంత పిలిచినా పలకకుండా వినికిడి లోపం ఏదైనా ఉందేమో అనిపించేలా ప్రవర్తిస్తారనిఅన్నారు. కుదురుగా ఉండకుండా ఎప్పుడూ మీటతిమిరి పరుగెడుతూ, గెంతుతూ ఉంటడం, చేసిన పనులే పదే పదే చేస్తుండటం ఇలాంటి లక్షణాలు వుంటే ఆటీజంగా అనుమానించి, వెంటనే వైద్యులును సంప్రదించాల న్నారు. రెయిన్బోలో ఈ వ్యాది నిర్ధారణకు, చికిత్సకు మంచి నిష్ణుతులైన వైద్యబృదం అందుబాటులో ఉందన్నారు. వివిధ విభాగల పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అశ్విని మోహన్, డాక్టర్రసన్న కుమార్, డాక్టర్ దీపా మోహన్, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ డా దిబ్య జ్యోతిఈ రుగ్మత పై అవగాహన కల్పించారు.

# ఘనంగా శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి రాటోత్సవం



. అక్కయ్యపాలెం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ పెదవాల్తేరు లో శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహెూత్సవాల్లో భాగంగా శుక్రవారం పందిరిరాట మహెూత్సవం ఘనంగా జరిగింది. ముందుగా రాటతో దేవస్థానం చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేశారు. ఆ తరువాత వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య రాట వేశారు.శ్రీ అమ్మవారి వార్షిక జాతర శుక్రవారం నుండి మే ఆరవ తేదీ వరకు నేత్రపర్వంగా జరుగుతుంది. ఈ నెల 6 తేదీన పండుగ చాటింపు, 7న శ్రీ అమ్మవారి దేవర పండుగ(పుట్ట బంగారం) 14న తోలేళ్ల ఉత్సవం, 15న అనుపు ఉత్సవం 22న మారువారం పండుగ జరుగుతుంది. 26వ తేదీన మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీ అమ్మవారి జాతర ఉత్సవాలను అత్యంత వైభవం నిర్వహిస్తామని రాట ఉత్సవంలో పాల్గొన్న దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ అన్నపూర్ణ,ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.గాయత్రి తెలిపారు.శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నామని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఎండలు దృష్ట్యా త్రాగునీరు మజ్జిగ వంటివి పంపిణీ చేస్తామని తెలిపారు.ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు,అధికారులు, స్థానికుల సహకారంతో ఉత్సవాలు జయప్రదం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు ముఖ్యంగా ఈ నెల 15వ తేదీన అనుపు ఉత్సవం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం సకల ఏర్పాట్లు చేస్తోందని భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని వృద్దులు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.14గ్రామాల ఆరాధ్య దైవం శ్రీ పోలమాంబ అమ్మవారి ఉత్సవాలను నేత్రపర్వంగా నిర్వహిస్తామని ఈఓ కె.గాయత్రి పేర్కొన్నారు. 14వ తేదీ సోమవారం రాత్రి 10గంటల నుండి శ్రీ అమ్మవారికి తొలి పూజ జరుగుతుందని ఈ పూజలో పాల్గొనే భక్తులు దేవస్థానంలో రెండు వేల రూపాయలు చెల్లించాలని చెప్పారు. ఉత్సవాల సందర్భంగా రెవిన్యూ, పోలీస్, ఇతర విభాగాల సహకారం తీసుకొంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాల కరపత్రంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు,పీతల మూర్తి యాదవ్, స్థానిక నాయకులు బైరెడ్డి పోతన్న రెడ్డి, మరడ శ్రీనివాసరెడ్డి, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమించిన భూస్వామి పై చర్యలకు జాప్యం మేలా?

## మండల టిడిపి అధ్యక్షులు కొండ నాయుడు



రావికమతం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ : మండలంలో గుడ్డిప రెవెన్యూ పరిధి లో గయాళ్ళు భూమి ఆక్రమించిన భూస్వామి పై చర్యలు తీసుకోవడంలో జాప్యంపై మండల టిడిపి అధ్యక్షులు రాజన కొండనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూస్వామి ఆక్రమించుకున్న సర్వేనెంబర్ 44,45 లో భూములను గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ తో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు నిర్వహించిన ప్రజా దర్బార్లో ఈ పంచాయతీకి చెందిన పేరాగట్టుపాలెం గిరిజనులు భూస్వామి ఆక్రమించిన ప్రభుత్వ భూములు తమకు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఈ భూములను పరిశీలించడానికి వచ్చామని చెప్పారు. ఇ ఏడాది ఫిబ్రవరి 15న ఎంపీటీసీ సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాసిల్దార్ బి. వెంకటరమణ క్షేత్రస్థాయిలో పర్యటించి సుమారు 5 ఎకరాల గయాళు ళ్ళ భూమి ఆక్రమణకు గురైందని నిర్ధారించిన విషయం తెలిసిందేనన్నారు. జరాయితి భూమి స్వరూపాన్ని మార్చుడం, ప్రభుత్వ భూమిని ఆక్రమించడం పై సంబంధిత భూస్వామ్య పై క్రిమినల్ చర్యలకు ఆనాడే తాసిల్దార్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారన్నారు . రోజులు గడుస్తున్న దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

# హార్ట్ ఆఫ్ ఇండియాను స్వాగతిస్తున్న..మధ్యప్రదేశ్ టూరిజం రోడ్ షో

## ఎంపీ టూరిజం డిప్యూటీ డైరెక్టర్ వివేక్ జూడే



విశాఖపట్నం, మేజర్ న్యూస్ ఏప్రిల్ 4: హార్ట్ ఆఫ్ ఇండియాను మధ్యప్రదేశ్ టూరిజం రోడ్ షో స్వాగతిస్తుందని ఎంపీ టూరిజం డిప్యూటీ డైరెక్టర్ వివేక్ జూడే తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని ఓ హెరీటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మధ్యప్రదేశ్ టూరిజం రోడ్ షో ప్రాముఖ్యతను వివరించారు. మధ్యప్రదేశ్ టూరిజం రోడ్ షోను దేశంలోని నాలుగు ప్రాంతాల్లో అట్టహాసంగా నిర్వహించామని తెలిపారు. అందులో అందులో భాగంగా విశాఖలో నిర్వహించిన రోడ్ షో అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసిందన్నారు. ఉత్తేజకరమైన వాతావరణం, ఆకట్టుకునే డిస్కషన్స్ మధ్య మధ్యప్రదేశ్ టూరిజం సామర్థ్యాన్ని ప్రదర్శించే శక్తివంతమైన ఈ కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుందని పేర్కొన్నారు. అన్నింటికి మించి ప్రయాణాలను అమితంగా ఇష్టపడేవాళ్లు, ఇండస్ట్రీ ప్రొఫెషనల్స్, స్టేక్ హెరీల్డర్స్ అందరికి మధ్యప్రదేశ్ వారసత్వం గురించి క్లుప్తంగా తెలుసుకున్నారన్నారు. మధ్య ప్రదేశ్ లో ఉండే ప్రకృతి దృశ్యాలు, ఉత్కంఠభరితమైన అనుభవాలను అన్వేషించడానికి ఈ రోడ్ షో ఆసక్తి కలిగించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, పర్యాటక నిపుణులు అందరూ కలిసి మధ్యప్రదేశ్ అందించే అద్భుతమైన అపరిమితఅవకాశాల గురించి చర్చించారని చెప్పారు. పవిత్రమైన జ్యోతిర్లింగాలు, యునెస్కో వారసత్వ ప్రదేశాలు, టైగర్ రిజర్వ ఫారెస్ట్ లాంటి అద్భుతమైన మధ్యప్రదేశ్ టూరిజం అందర్నీ ఆకర్షించిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మధ్యప్రదేశ్ టూరిజం గొప్పదనాన్ని తెలుసుకోవాలని జిజ్ఞాస తప్పకుండా ఏర్పడుతుందన్నారు. 2023లో రికార్డు స్థాయిలో 112 మిలియన్ల మంది సందర్శకులతో, మధ్యప్రదేశ్ భారతదేశంలో అత్యంత కోరుకునే గమ్యస్థానాలలో ఒకటిగా స్థానాన్ని సుస్థిరం చేసుకుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశాఖ, ఆంధ్రప్రదేశ్ తో మధ్యప్రదేశ్ భవిష్యత్ కోసం టూరిస్ట్ ప్రయాణికుల ప్రత్యేక భాగస్వామ్యం రూపొందించామని తెలిపారు. తద్వారా కల్చరల్ డెప్త్, ఉత్కంఠభరితమైన ప్రకృతి దృశ్యాలతో, వైజాగ్ మిగిలిన రాష్ట్రం నుంచి వచ్చే ప్రయాణికులకు ఆత్మీయ ఆహ్వానాన్ని అందిస్తోందని వెల్లడించారు. సమావేశంలో ఎంపీ టూరిజం అసిస్టెంట్ మేనేజర్ మునిష్ కౌశల్, రెసిడెంట్ మేనేజర్ వినోద్ జాట్, తదితరులు పాల్గొన్నారు.

# భీమిలీ గ్రామదేవత శ్రీనూకాలమ్మ అమ్మవారికీ వెండి పళ్ళెం వితరణ



భీమునిపట్నం, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ : భీమిలీ గ్రామదేవత శ్రీనూకాలమ్మ అమ్మవారు మారు వారం సందర్భంగా శుక్రవారం అమ్మవారి కి పెద్దిరెడ్డి చంద్రశేఖర్ దంపతులు సుమారుయాభై వేలు విలువ గల వెండి పళ్ళెం ను ఏ ఓ బి.మురళీ మో హన్, ఆలయ వంశ వంశపారంపర్య అర్చకులు చౌదరి సత్యారావు కుమారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో చౌదరి సత్యరాజు, వెంకటేష్, మారుతి, గొలగాని నరేంద్ర కుమార్ లు పాల్గొన్నారు.

# మండలంలో మొదలైంది ఇటుకల పండుగ....



డుంబ్రిగుడ ,ఏప్రిల్4, మేజర్ న్యూస్:-

మండలంలోని ఇటుకల పండుగ ప్రారంభం కావడంతో గిరి మహిళలు పూలదండలు పట్టుకొని రాకపోక ప్రయాణించే వాహనదారులకు బొట్టులు పెట్టి పజూర్ గేట్లు ఏర్పాటు చేసి చందాలు వసూలు చేస్తున్నారు. దీంతో రహదారులంతా సందడిగా మారింది. ఏజెన్సీ సాంప్రదాయంగా ఇటుకల పండుగను పురస్కరించుకొని పూర్వీకుల ఆచారం ప్రకారం గిరిజనులు ఆచరిస్తూ ఈ ఇటుకల పండుగను ప్రతి గ్రామంలో ఘనంగా జరుపుకుంటారు. ఇటుకల పండుగ సందర్భంగా గ్రామంలో ఉన్న యువకులు పూర్వికుల ఆచారం ప్రకారం వేటకు అడవులకు వెళ్లి ఏదో ఒకటి సేకరించి తీసుకువస్తారు. గిరి మహిళలు పూలదండలు, పసుపు బియ్యంతో రాకపోక వాహనదారులకు నెత్తిమీద బొట్టు పెట్టి చందాలు వసూలు చేస్తారు. తిను బండరాళ్లు కొనుక్కొని ఆనందంగా పూజిస్తారు. సాయంత్రం గ్రామంలో సంస్కృతిక దినోత్సవం నిర్వహించి గ్రామస్తులంద ఆనందంగా గడుపుతారు.

# సీతారాముల కళ్యాణానికి రాటమహెూత్సవం



ఆరిలోవ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని సీతారాములోరి కళ్యాణ వేడుకకు 12వ వార్డు పెదగదిలి శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శాస్త్రోక్తంగా వేద పండితులచే ఉదయం 9:30 నిమిషాలకు రాములోరి కళ్యాణ వేడుకకు పందిరి రాట వేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు కోలా బంగారయ్య మాట్లాడుతూ.. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, సీతారాముల కళ్యాణం రోజున వేకువజాము నుండే విశేష పూజలు చేయనున్నట్లు తెలిపారు. సీతారాముల కళ్యాణ వేడుకకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మరుపాక లో నీలగిరి తోటలు దగ్ధం

రావికమతం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్: మండలంలో మరుపాకలో శుక్రవారం ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలకు నీలగిరి తోటలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన గొర్లే సత్తిబాబు, గొర్లె కన్నతల్లికి చెందిన 80 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న నీలగిరి తోటలో కాలిపోయి పనికి రాకుండా పోయాయి . ప్రమాద వార్త తెలిసిన వెంటనే రావికమతం అగ్రిమాపక కేంద్ర శకటం సకాలంలో సంఘటనా స్థలం చేరుకొని మంటలను అదుపు చేసింది. ఈ కారణంగా సమీపంలోని వివిధ రకాల తోటలు పంటలు అగ్నికి ఆహుతి కాకుండా కాపాడగలిగారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణ పంద్లురాట మహోత్సవం



మునగపాక ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ మండలంలో వాడ్రపల్లి గ్రామంలో చిన్న రామాలయం వద్ద శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం పెండ్లిరాట మహోత్సవం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహా నర్సింగరావు పాల్గొన్నారు, అలాగే నాగులపల్లి, మూలపేట, గంగాదేవి పేట,తదితర గ్రామాలలో కళ్యాణరాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మల్ల కాశి సురేష్, మల్ల ఉమా మహేష్, ఎల్లపు భాస్కరరావు, భీమరశెట్టి భాస్కరరావు, మల్ల కాళేశ్వరరావు,ఫొలమర శెట్టి మురళి నూకాలయ్య, దొడ్డి రాము, మల్ల సంతోష్, మల్ల భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు

## మునగపాక వెంకటేశ్వర స్వామి గుడి స్లాబ్ నిర్మాణం



మునగపాక ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాకలో ఐదు కోట్లతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం శుక్రవారం స్లాబ్ నిర్మాణానికి సర్పంచ్ దిమ్మల అప్పారావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం ముహూర్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ గుడి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాలలో ప్రజలు విధిగా పాల్గొనాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆడారి కాశిబాబు, పొలిమేర కృష్ణ, పెంటకోట ఉమేష్, విల్లూరి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు

# మీకోసం కు 105 ఫిర్యాదులు

పాడేరు ఏప్రిల్ 4 : సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 105 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, డి ఆర్ ఓ కె. పద్మలత వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. పెదబయలు మండలం లక్ష్మీపేట పంచాయతీ లుగతంగి గ్రామానికి మెయిన్ రోడ్డు నుండి గ్రామం వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు కె. లక్ష్మణరావు, ఎస్. భీమేశ్వరరావు వినతి పత్రం సమర్పించారు. గిరిజన ప్రాంతంలో వాటర్ ప్లాంటులు పెట్టి తాగునీటిని విక్రయిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారని అటువంటి తాగునీటిని, తాగునీటి ప్లాంట్లను తనిఖీ చేయాలని ఆదివాసీ పరిషత్ ఉపాధ్యాక్షులు వంతాల నాగేశ్వరరావు ఫిర్యాదు చేసారు. చింతపల్లి మండలం లోతు గెడ్డ పంచాయతీ పరిధిలోని చెరపల్లి, మేడూరు, బందబయలు, లింగాచిగూడ, పిసిరి మామిడి, గొడ్లు మామిడి గ్రామాలలో సిసిరోడ్లు నిర్మించాలని సర్పంచ్ చింతర్ల సునీల్ కుమార్ వినతి పత్రంలో పేర్కొన్నారు. ముంచంగి పుట్టు మండలం రావిడిపుట్టు గ్రామం అంబేద్కర్ కాలనీకి విద్యుత్తు సౌకర్య కల్పించాలని గరం అర్జున రావు, పొంగి మన్మధరావు తదితరులు వినతి పత్రం అందజేసారు. జి.మాడుగుల మండలం గెమ్మిలి పంచాయతీ మద్దులబంద గ్రామస్తురాలు జాతీయ రహదారి విస్తరణలో తన కాఫీ తోట కు నష్టం వాటిల్లిందని నష్ట పరిహారం అందించాలని వినతిపత్రం సమర్పించారు. చింతపల్లి మండలం లబ్బంగి పంచాయతీ చెక్ మరమ్మతులు చేపట్టాలని డి. మోహనరావు, డి. జగన్నాధం తదితరులు వినతి పత్రం అందజేసారు. అనంతరం ఇద్దరు డిగ్రీ విద్యార్థులు దివ్యాంగులు వంతాల ఓనోత్, వంజంగి మంజు ప్రియలకు ల్యాప్టాప్లను పంపిణీ చేసారు. ఇంటర్మీడియట్ ఆపైబడి చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు టచ్ ఫోన్లకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో వికలాంగ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జె. మాధవి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, ఐసిడి ఎస్ పిడి ఎన్. సూర్య లక్ష్మి, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్. నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ జి. డేవిడ్ రాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్, ఎస్ ఎం ఐ డి ఇ. ఆర్.నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి

పాడేరు ఏప్రిల్ 4 : పివిటిజి గ్రామాలకు మంజూరు చేసిన మల్టీపర్పస్ భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకుని రావాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, వి. ఎస్. ప్రభాకరరావులు అన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ (విద్య) , విద్యాశాఖ, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ, వెలుగు, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ పరిదిలోని పివిటిజి గ్రామాలకు 34 మల్టీపర్పస్ భవనాలు మంజూరయ్యాయని చెప్పారు. పాఠశాల భవనం, అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్లు లేని పివిటిజి గ్రామాల్లో మల్టీపర్పస్ భవనాలను నిర్మిస్తున్నారు. ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.60 లక్షల వ్యయం చేయడం జరుగుతుందన్నారు. మల్టీపర్పస్ భవనాల్లో సొంత భవనం లేని అంగన్వాడీ కేంద్రం, సబ్ సెంటర్ల పాఠశాల ప్రాథమిక పాఠశాలలను తరలించాలన్నారు. మల్టీపర్పస్ భవనాలకు పూర్తి స్థాయిలో విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ జి. డేవిడ్ రాజు, ఉప సంచాలకులు ఎల్. రజని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు, ఐసిడి ఎస్ పిడి ఎన్. సూర్య లక్ష్మి, వెలుగు ఎపిఎం వి. ఎస్. ప్రసాద్ 11 మండలాల సిడిపి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన కే పరిమితం అయిన గోకులాలు

కొయ్యూరు ఏప్రిల్ 4మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టి , మంజూరు చేసిన గోకులాలు కొంతమంది అధికారులు, రాజకీయ నాయకుల ఔనత్యం కారణంగా మండలంలో ప్రారంభంలోనే నిలిచిపోయాయి. శంకుస్థాపన చేసిన ప్రజాప్రతినిధులు ప్రెస్టేజిగా తీసుకోకపోవడంతో పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. మండలానికి నాలుగు నెలల క్రితం 90 గోకులాలు మంజూరయ్యాయి. ఈ పనులను జాతీయ ఉపాధి హామీ (ఎన్ఆర్జిఎస్) పథకానికి అనుసంధానం చేశారు.తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి అప్పట్లో శంకుస్థాపన చేశారు. అప్పటి ఎనర్జిస్ ఎ.పీ.ఓ. కొంతమంది ప్రజాప్రతినిధుల రాజకీయ స్వార్ధంతో పనులు నిలుపుదల చేశారు. గతంలో మండలానికి మంజూరైన గోకులాలు ఇదే పద్ధతిలో నిలిచిపోయాయి. అలాగే ప్రస్తుతం మంజూరైన గోకులాల నిధులు రద్దు అవుతాయని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పక్కనే ఉన్న రాజ ఒమ్మంగి, అడ్డతీగల మండలాలలో గోకులాల నిర్మాణ పనులు పూర్తి చేశారు. లబ్ధిదారులు వినియోగించుకుంటున్నారు. వాటితోనే మంజూరైన గోకులాలు కొయ్యూరు మండలంలో నిలిచిపోవడం గమనార్హం. అప్పటి ఎపిఓ బదిలీ



అయ్యారు. ప్రస్తుతం మండలంలో ఎనర్జీ స్ విధులు నిర్వహిస్తున్న ఏ పీ ఓ అప్పలరాజు గోకులాల నిర్మాణ పనులపై దృష్టి సారించి పనులు పూర్తి చేయాలని, అలాగే శంకుస్థాపన చేసిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి ప్రెస్టేజ్ గా తీసుకొని గోకులాల నిర్మాణానికి కృషి చేయాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

## అవంతి కళాశాలలో ఉచిత పాలిసెట్ కోచింగ్

తగరపువలస, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ : అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష కోసం ఉచిత కోచింగ్ ను తేది: 07.04.2025. సోమవారం నుండి ఇవ్వబడును. అవంతి కళాశాలలో పాలిసెట్ కోచింగ్ కు వచ్చే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు. ఉచితంగా మెటీరియల్ కూడా అందచేయబడును. ఈ సువర్ణావకాశాన్ని గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న పేద విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు. జగదీశ్ - 90520 45905, శేషు - 98660 53399

## గూడుపమ్మను దర్శించుకున్న ప్రేమసాయి



నక్కపల్లి, ఏప్రిల్ 4 మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి శక్తి పీఠాన్ని శుక్రవారం

విజయనగరం జిల్లా తాటిపూడి (సాయివారి పల్లె) దివ్య అమృతాశ్రమం పీఠాధిపతి ప్రేమసాయి దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. నవదుర్గ సహిత అష్టాదశ శక్తిపీఠాల దేవతామూర్తులతో కూడిన గూడుపమ్మను ఆయన దర్శించుకుని పూజలు చేశారు. అమ్మవారి చరిత్రను ఆలయ ధర్మకర్త శ్రీహరిరాజు ఆయనకు వివరిం చారు. ఈ సందర్భంగా ప్రేమసాయి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సత్యాన్ని నమ్ముకోవాలన్నారు. తమో, రజో గుణాలను వదిలి సత్వగుణం అలవర్చుకున్న వారే ప్రశాంతంగా వుంటారని చెప్పారు. భవిష్యత్లో రేబాక క్షేత్రం చాలా ఖ్యాతి చెందుతుందని, ప్రకృతి వనాల మధ్య ఎంతో అద్భుతంగా ఈ ఆలయం వుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటాన్ని శ్రీహరిరాజు ఆయనకు అందజేశారు.

# వైభవోపేతంగా శ్రీ వెంకన్న కళ్యాణోత్సవాలు: ఎమ్మెల్యే



అరకులోయ,ఏప్రిల్ 4,మేజర్ న్యూస్:అరకులోయలో కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం తెలిపారు. స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శాసనసభ్యుడు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్, వెంకన్న కళ్యాణోత్సవాల కమిటీ చైర్మన్,భక్తులు, వర్తకులతో కలిసి శుక్రవారం శ్రీవెంకన్న కళ్యాణ మహోత్సవాల ఆహ్వాన పత్రికలు,గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాన్ని అందరి సహాయ, సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. కళ్యాణ మహోత్సవాలకు అతి తక్కువ సమయం ఉన్న నేపథ్యంలో ఇప్పటినుంచే అందుకు అవసరమైన ఏర్పాట్లకు శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆయన చెప్పారు. మరికొద్ది రోజుల్లో వివిధ ప్రభుత్వశాఖల అధికారులు,సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు,వర్తకులతో సమావేశమై శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలకు తమ వంతు సహాయ, సహకారాలు అందించి ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరనున్నట్లు ఆయన తెలిపారు. కళ్యాణోత్సవాలు జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భక్తుడిపై ఉందని శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం చెప్పారు. స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్,పెదలబుడు మేజరు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు మాట్లాడుతూ వచ్చే నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తామన్నారు. మే నెల 8,9,10వ తేదీల్లో వరుసగా మూడు రోజులు ప్రధాన కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. విశేష పూజా కార్యక్రమాలతో కళ్యాణ మహోత్సవాలు ప్రారంభమవుతాయని,ఈ వేడుకలకు ముఖ్యమైన ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులను ఆహ్వానించనున్నామన్నారు. శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని పలు వినోద భరితమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు పెట్టెలి.దాసుబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాల కమిటీ చైర్మన్ సివేరి.బాలకృష్ణ,వైస్ చైర్మన్ పాంగి.విజయ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి.అశోక్, కొర్ర.గాసి,స్వాబి.రామ్మూర్తి, ముఖి.సాంబయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గెడ్డం. నరసింగరావు,ఎంపీటీసీలు దురియా.ఆనంద్ కుమార్, ఎల్.బి.భీమరాజు, శత్రుఘ్నుడు,మండల టిడిపి అధ్యక్షుడు శెట్టి.బాబురావు, స్థానిక సీఐ ఎల్.హిమగిరి, ఎస్సై జి.గోపాలరావు,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చిరంజీవి, శ్రీ వెంకన్న కళ్యాణోత్సవాలు,ఆలయ అభివృద్ధి కమిటీ కార్యనిర్వహక సభ్యులు కాపు గంటి.కృష్ణారావు,రంగా, అప్పలరామ్,అర్జున్,కామేష్ అప్పన్న,దామోదర్,కిల్లో. నాగరాజు,స్వాయల్ రాజు, భూపతి లెనిన్ రాజు, మోహన్,రామారావు,ఎల్.బి. వెంకటేశ్వరరావు,ఆలయ అర్చకులు వరఖల.బాలగణేష్, భాను గణేష్,భక్తులు, గిరిజనులు పాల్గొన్నారు

# 6న బిజేపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు వాడవాడలా చేయాలి



గాజువాక , ఏప్రిల్ 6, మేజర్ న్యూస్బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏప్రిల్ 6న వాడవాడలా జరుపుకోవాలని బిజెపి గాజువాక నియోజకవర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. శుక్రవారం నాడుగాజువాక పోలీస్ స్టేషన్ ఎదురుగా వున్న శ్రీవర్షిని కళ్యాణ మండపంలో బిజేపి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నరసింగరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో జెండా ఆవిష్కరణ చేయాలని సూచించారు. ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలన్నారు. ఏప్రిల్ 12న మధ్యాహ్నం 2.30 గంటలకు శ్రీ హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ గాజువాక వంటిల్లు కూడలిలో ప్రారంభమవుతుందని అన్నారు. 13న గాజువాక లంకా మైదానంలో జరగనున్న హిందూ మహా సభ వంటి విషయాలపై చర్చించారు. అందరి సలహాలు సూచనలు సేకరించారు. అనంతరం ఉక్కు కర్మాగారంలో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన బిజేపి నాయకులు దీనంకొండ కృష్ణంరాజు ,సియ్యాద్రి అప్పలరాజు ,వెన్నా శ్రీరామమూర్తి ,బియంఎస్ అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాసరావును ఘనంగా సన్మానం చేశారు. వారి సేవలను పలువురు కొనియాడారు. భవిష్యత్తులో పార్టీకి పూర్తి సమయం కేటాయిస్తామని సన్మానగ్రహీతలు అన్నారు. కార్యక్రమంలో నాయకులు సోంబాబు,గూటూరు శంకరరావు ,పావని,కట్టా పద్మ,యువశ్రీ ,వర్రి లలిత ,వరలక్ష్మీ,నాగేశ్వరరావు,గరికిన పైడిరాజు,కోసూరు తాతారావు,ముసలయ్య అప్పలరాజు,కరణం వెంకటరావు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయ ఎమ్మెల్యే మత్స్యలింగంకు ఘన సన్మానం




అరకులోయ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:

అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగంకు గిరిజన ప్రాంత ఆర్.ఎం.పి.వైద్య బృంద సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానిక ఉషోదయ రిసార్ట్స్ వద్ద ఆర్ఎంపి వైద్య బృంద సభ్యులతో కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లా ఆర్ఎంపి వైద్యుల సంఘం అధ్యక్షుడు కామేశ్వరరావు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరించారు. ఐశ్వర్య సంతానోత్పత్తి కౌన్సిలింగ్ క్యాంప్ కార్యక్రమం అనంతరం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేకు కామేశ్వరరావు సన్మానించి ఎమ్మెల్యే పై తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, ప్రేమాభిమానాన్ని చాటుకున్నారు. భారతదేశపు ప్రధాన సంతానోత్పత్తి కేంద్రమైన ఐశ్వర్య సంతానోత్పత్తి సంతాన సంతోషం శీర్షికతో నిర్వహించిన ఐశ్వర్య సంతానోత్పత్తి కౌన్సిలింగ్ క్యాంప్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డాక్టర్ డి. పైడిరాజు,డాక్టర్ శ్రావణి సంతానోత్పత్తి,గర్భధారణ వంటి సమస్యలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టేది సుస్మిత, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వాబి.రామ్మూర్తి, వైయస్సార్సీపి యువ నాయకుడు కమ్మిడి.అశోక్, ఆర్.ఎం.పి. వైద్య బృందం కార్యనిర్వాహక సభ్యులు కిరణ్, తాతబాబు,రాజు,మోహన్, పద్మాపురం మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు



## 10 వ వార్డు లో కమిటీ సమావేశం

ఆరిలోవ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్

జీవీఎంసీ,10వార్డు కమిటీ సమావేశం రవీంద్రనగర్ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించారు. సమస్యలపై గ్రామ పెద్దలు, గ్రామస్తులు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కేతా సత్యనారాయణ, బలగ సుధాకర్, వి. యన్ మూర్తి, వీసం అప్పారావు, మామిడి మోహన్,సత్యనారాయణ, గోపి రాజు, కిల్లంపల్లి రమణి, గుత్తుల తులసి పార్వతి, కొండమ్మబుజ్జమ్మ, కనకమహాలక్ష్మి, ఆదిలక్ష్మి, సత్యవతి, కళావతి, నాగమణి, వరలక్ష్మి కృష్ణవేణి సునీత సత్తిబాబు కాళ్ల శ్రీను త్రినాధ్ శ్రీను కనకరాజు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బలవంతపు సభ్యత్వాలు మా దేశం పార్టీ అజెండా కాదు.

### కొరువాడ సర్పంచ్ సింగంపల్లి నారాయణమూర్తి.



కే కోటపాడు, ఏప్రిల్ 4 (మేజర్ న్యూస్)

తెలుగుదేశం పార్టీ ఎవర్ని ఇబ్బంది పెట్టి బలవంతంగా సభ్యత్వం ఇవ్వదని, బెదిరింపులు మా పార్టీ అజెండా కాదని మండలంలోని కొరువాడ సర్పంచ్ సింగంపల్లి నారాయణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారాయణమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం బలవంతంగా, తనకు తెలియకుండా సభ్యత్వ నమోదు చేశారని కొరువాడ వైయస్సార్సీపి ఎంపీటీసీ చీపురుపల్లి అచ్చిబాబు ఆరోపణలో ఎంత మాత్రం నిజం లేదని నారాయణమూర్తి అన్నారు. కూటమి ప్రభుత్వంలో లబ్ధి పొందడానికే టిడిపి సభ్యత్వం తీసుకొని, మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు బెదిరింపులకు భయపడి, ఇప్పుడు నాకు తెలియకుండా సభ్యత్వము ఇచ్చారు అనుట హాస్యాస్పందనంగా ఉందని అన్నారు. అచ్చిబాబు చేసిన అసత్య ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని వారి భార్య ఫోన్ చేసి ఇంటికి రప్పించి టిడిపి సభ్యత్వం నమోదు చేశారని అందుకు మా దగ్గర సాక్షాదారాలు ఉన్నాయని అన్నారు. అనంతరము మాజీ ఎంపీటీసీ మరియు తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు చీపురుపల్లి రామారావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపీటీసీ చీపురుపల్లి అచ్చుబాబుకు 5 లక్షల నుంచి ఆరు లక్షల రూపాయలు ఆశ చూపించి టిడిపికి ఓటు వెయ్యమని అన్నారని ఆరోపించడము సబవు కాదని, టిడిపి పార్టీ ఇలాంటి రాజకీయాలు చేయదని ఈ విషయాన్ని సాక్షాదారాలతో నిరూపించాలని రామారావు సవాల్ విసిరారు. అదే విధంగా అచ్చిబాబు మొదటి నుండి వైసిపి లో ఉన్నారని అనుట దెయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉందని ఆయన ఎన్ని పార్టీలు మారి వైసిపిలో ఉన్నారో అందరికీ తెలిసిన విషయమే అని రామారావు ఖండించారు. ఇలాంటి అసత్యపు ఆరోపణలు చేయటం ఎంత మాత్రం సబబు కాదని తెలుగుదేశం పార్టీ ఇచ్చిన వర్కులు చేసుకుని సంపాదించుకుంటూ, మా పార్టీని కించపరచడం తగదని ఇలాంటి ఆరోపణలు చేస్తే సహించేది లేదని సర్పంచ్ నారాయణమూర్తి, మాజీ ఎంపిటిసి రామారావు తెలియజేశారు.

# శ్రీ చైతన్య అకాడమీ, ఇన్‌ఫినిటీ లెర్న్ 'ఆత్రేయ' ప్రారంభం

- ప్రత్యేకంగా పీ2సీబీజెడ్ తో నీట్ శక్తివంతం
- ఫలితాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ఫిజిక్స్ సెషన్లు

సూర్య ప్రతినిధి , విశాఖపట్నం:

ఇండియాలో ఫలితాల ఆధారిత అభ్యాసాన్ని పెద్ద ఎత్తున అందిస్తున్న ఏకైక హైబ్రిడ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ ఇన్‌ఫినిటీ లెర్న్, శ్రీ చైతన్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక నీట్ కోర్సు 'ఆత్రేయ'ను ప్రారంభించాయి. ఇది డిజిటల్ టూల్స్‌తో పాటు రియల్ టైమ్ పనితీరు ట్రాకింగ్‌ను సమగ్రంగా అందిస్తుంది. నీట్ అభ్యర్థులకు ఎక్కువగా సవాలుగా నిలిచేది ఫిజిక్స్. దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతుంది. ఈ కోర్సులోని ప్రత్యేకత ఏమిటంటే, పీ2సీబీజెడ్ ద్వారా ఫిజిక్స్ సెషన్లను రెట్టింపు చేస్తుంది. విద్యార్థులలో కాన్సెప్ట్ బలాన్ని పెంచి నీట్ లో టాప్ ర్యాంకుల కోసం అవసరమైన శక్తిని అందిస్తుంది. గత కొన్ని సంవత్సరాల్లో నీట్-యూజీకు దరఖాస్తుదారుల సంఖ్య స్థిరంగా పెరుగుతుంది. 2020లో 15 లక్షల రిజిస్ట్రేషన్ల నుంచి 2024లో 24 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. గత దశాబ్దంలో శ్రీ చైతన్య అకాడమీ ఒక లక్షకు పైగా డాక్టర్లను తయారు చేసింది. ఏఐఐఎంఎస్ ఢిల్లీ లాంటి ప్రఖ్యాత వైద్య విద్యా సంస్థలలో చేర్పించడంలో కీలక పాత్ర పోషించింది. ఏఐఐఎంఎస్ ఢిల్లీలో 24 శాతం డాక్టర్లు ఈ అకాడమీ నుంచే ఉన్నారు. గత రెండు సంవత్సరాలలో నీట్ ఆల్ ఇండియా ర్యాంకులో ఒకటో ర్యాంకు సాధించిన విద్యార్థులు కూడా ఇక్కడ నుంచే వచ్చారు. శ్రీ చైతన్య అకాడమీ సుస్థిర బోధనా విధానంతో రూపొందించిన ఆత్రేయ 11వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపుదిద్దబడింది. ఇందులో అత్యుత్తమ నీట్ ఫ్యాకల్టీ గైడ్




చేయడం ద్వారా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించే అవకాశాలు మెరుగవుతాయి. ఆత్రేయలో విద్యార్థుల ప్రదర్శనను రియల్ టైమ్‌లో విశ్లేషణ జరుగుతుంది. విద్యార్థులు ఎదుర్కొంటున్న జ్ఞాన లోపాలను గుర్తించి, వారికి సరిపోయే కస్టమైజ్డ్ అభ్యాస పథకాలను సూచించడంలో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ కోర్సులో ప్రత్యేక ఆకర్షణ పీ2సీబీజెడ్ ఫీచర్ ద్వారా ప్రతి రోజు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీలకు ఒక్కో దానికి ఒక గంట 15 నిమిషాల పాటు నాలుగు క్లాసులు ఉంటాయి. అదనంగా ఫిజిక్స్ ప్రాక్టీస్ కోసం ప్రత్యేకంగా ఒక గంట సెషన్ ఉంటుంది. దీంతో విద్యార్థులు నీట్ సంసిద్ధతను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం స్ట్రెస్-రిలీఫ్ వర్క్‌షాప్స్, కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఇందులో భాగంగా ఉంటాయి, తద్వారా విద్యార్థుల హోలిస్టిక్ డెవలప్‌మెంట్ సాధ్యం అవుతుంది. ఈ సందర్భంగా ఇన్‌ఫినిటీ లెర్న్ సహ వ్యవస్థాపకురాలు, శ్రీ చైతన్య గ్రూప్ సీఈఓ, డైరెక్టర్ శ్రీమతి సుష్మ బొప్పన మాట్లాడుతూ 'ఆత్రేయ ద్వారా నీట్ కోచింగ్‌ను కొత్త దిశలో తీసుకెళ్లాం. వ్యక్తిగత గైడెన్స్‌కు ఆధునిక ఏఐ టెక్నాలజీని మిళితం చేసి విప్లవాత్మకంగా మార్చుతున్నాం. మా ఏఐ ప్లాట్‌ఫామ్‌లోని రియల్ టైమ్ అనలిటిక్స్, టాప్ నీట్ ఫ్యాకల్టీతో విద్యార్థుల ప్రగతికి తక్షణ పరిష్కారాలు అందించగలుగుతున్నాం. ఇది వారి ఎంబీబీఎస్ కలను నిజం చేయడంలో సహాయపడుతుంది. నీట్ సంసిద్ధత అంటే కేవలం చదువు మాత్రమే కాదు, భావోద్వేగ స్థిరత్వం కూడా అవసరం. ఆత్రేయలో ఈ రెండింటినీ దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమ ప్రయాణంలో ఏకాగ్రతతో, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లేలా సంపూర్ణ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్నామని' తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌ఫినిటీ లెర్న్ (శ్రీ చైతన్య) వ్యవస్థాపక సీఈఓ ఉజ్వల్ సింగ్ మాట్లాడుతూ 'అభ్యాసం అనేది ఒక ప్రయాణం. మా మంత్రవాక్యం 'బచ్చా సీఖా కి నహీ' ఆధారంగా ఆ ప్రయాణాన్ని స్పష్టంగా సాగించేందుకు అవసరమైన సాధనాలను విద్యార్థులకు అందిస్తున్నాం. టాప్ కాలేజీల్లో అడ్మిషన్లలో సాధించడమే మా లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రతి అభ్యర్థిని శక్తివంతం చేయడమే మా మిషన్. ముఖ్యంగా విద్యార్థులు బలహీనంగా ఉన్న అంశాలను దృఢంగా చేయడంపై దృష్టి పెడుతున్నాం. మా ప్రత్యేక పీ2సీబీజెడ్ దృక్కోణం (ఫిజిక్స్ సెషన్లను రెట్టింపు చేయడం, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీపై కేంద్రీకృత బోధన) ద్వారా, విద్యార్థులు సాధారణంగా కష్టంగా భావించే ఫిజిక్స్ ప్రతిభ కనబర్చడమే కాదు, ఇతర సబ్జెక్టుల్లోనూ కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ అగ్రస్థాయిలో నిలవగలుగుతున్నారని' తెలిపారు.

### ఆత్రేయ ముఖ్య లక్షణాలు

ప్రతి విషయానికి ప్రత్యేకత కలిగిన ఫ్యాకల్టీ గైడెన్స్

విద్యార్థులు బలాలు, మెరుగుదల ప్రాంతాలను గుర్తించడానికి వీలు కల్పించే వ్యక్తిగత అధ్యయన ప్రణాళికలు

ప్రత్యక్ష సెషన్‌లు, డిజిటల్ వనరులు, 24/7 సందేహ నివృత్తి వేదికలతో హైబ్రిడ్ అభ్యాస నమూనా

ఒత్తిడి-ఉపశమన వర్క్‌షాప్‌లు, ప్రేరణాత్మక సెషన్‌లు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం వన్-ఆన్-వన్ కౌన్సెలింగ్

## దార్ల బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయిని నాగజ్యోతి




రావికమతం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ : దార్ల బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ మండలంలో కొత్తకోట ఉపాధ్యాయిని నాగజ్యోతికి ఆరు అవార్డులను అందజేసింది. వివిధ రంగాలలో మహిళల విజయాలు, సాధించిన అవార్డులకు సంబంధించి తెలుగులో కథనాలను గత కొంతకాలంగా ఇంగ్లీషులోకి అనువదించి దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్ తో పాటు వివిధ సంస్థలకు నాగజ్యోతి పంపుతున్నారు. దీనిని గుర్తించిన దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ దార్ల బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఫ్యాబులస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఫెంటాస్టిక్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, మార్వలెస్ ఒక వరల్డ్ రికార్డ్ అవార్డులు ను హైదరాబాదులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాగజ్యోతికి అందజేశారు. అవార్డులు అందుకోవడం పట్ల కొత్తకోట గ్రామ ప్రజలతోపాటు, పలువురు ఉపాధ్యాయులు ఘనంగా అభినందనలు తెలిపారు

## పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు.

కొత్తూరు ఏప్రిల్ 04(మేజర్ న్యూస్) పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల ప్రధాన కేంద్రం నివగాం రోడ్ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ను ఎమ్మెల్యే తనయుడు మామిడి సాయి గణేష్ శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఐతే ఈ కార్యాలయాన్ని మొదట ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రారంభోత్సవం చేస్తారని ప్రచారం చేశారు. కొన్ని అనివార్యకారణాల వలన ఎమ్మెల్యే హాజరు కాలేక పోయారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత ఆగతముడి బైరాగి నాయుడు, ఆగతముడి మాధవరావు, గోగుల వర ప్రసాదరావు నాయుడు, పడాల లక్ష్మణ రావు, తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పొత్తర కొండ మోహనరావు, మాతల గాంధీ,నెల్లి అచ్చుతారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస



కమలాకరరా వు, నూలు వీర భద్ర స్వామి పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రాములోరి ఉత్సవాలు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ : మండలం ఊడికలపాడు గ్రామంలో వెలిసిన శ్రీరామక్షేత్రంలో శ్రీరామనవమి ఉత్సవాలు భద్రాచలంకు తలపించేలా ఘనంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు జరిగే రాములోరి ఉత్సవాలకు గ్రామ ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, బంధువులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మొదటి రోజు శుక్రవారం ఉదయం 7గంటలకు ఆలయధర్మకర్త సనపల కరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులచే నృత్య గీతాలతో అశేష భక్తజన సంధోషం మధ్య స్వామి వారి తిరువీది (ఊరేగింపు) కార్యక్రమం సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి, గ్రామ పెద్దలు, వేలాదిమంది భక్తులతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రముఖవేద పండితులు సుసరాపు చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి చక్రతీర్థస్నానాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి సుమారు 200 మంది మహిళ భక్తులచే కుంకుమ పూజలు నిర్వహించారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సదుపాయం, మజ్జిక ప్యాకెట్లును ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. సాయంత్రం 7 గంటలకు కోటబొమ్మాళి సత్యసాయిసేవాసమితి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం, రాత్రి 10 గంటలకు సీతారామకళ్యాణం హరికథలు ఘనంగా నిర్వహించారు.



# మహిళలు రాజకీయ రంగం లో రాణించాలి

**నా రోల్ మోడల్స్ నా తల్లి, అత్తమ్మలే...**

**తల్లి ప్రోత్సహిస్తే.. అత్తమ్మ బాసటగా నిలిచారు.**

**సామాజిక మాధ్యమాల్లో దాడులను ఎదుర్కొన్నా.**

**పర్లాకిమిడి సెంచూరియన్ నేషనల్ ఉమెన్ స్టూడెంట్ పార్లమెంట్ 2024-25కు ముఖ్య అతిధిగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష .**

**ఎమ్మెల్యేను సత్కరించిన యూనివర్సిటీ విద్యార్థినులు.**



పలాస,ఏప్రిల్ 04,మేజర్ న్యూస్.

మహిళలు రాజకీయ రంగం లో రాణించాలని,ప్రస్తుతం ఆ దిశగా మహిళలు దూసుకుపోతున్నారని,రాజకీయ రంగంలో కూడా మహిళలు చక్కనైన పాత్ర పోషిస్తున్నారని,భవిష్యత్ లో ఈ రంగంలోకి అధిక సంఖ్యలో మహిళలు రావాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆకాంక్షించారు. ఒడిశా, పర్లాకిమిడిలోని సెంచూరియన్ యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించిన నేషనల్ ఉమెన్ స్టూడెంట్ పార్లమెంట్ 2024-25కు ముఖ్య అతిధిగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి,వాటిని పరిష్కరించాలనే తపన ఉన్న మహిళలు తప్పనిరిగా రాజకీయ రంగంలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు.విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు.తాను రాజకీయ రంగంలోకి అడుగుపెట్టినప్పుడు తన కుటుంబం వెన్నుదన్నుగా నిలిచిందన్నారు.ఈ నేపథ్యంలో ప్రత్యర్థులు సామాజిక మాధ్యమాల్లో కించపరుస్తూ తన ప్రతిష్టను దెబ్బ తీసి,వ్యక్తిత్వ హననం చేసి వెనక్కు పంపాలని కుయుక్తులు పన్నినట్టు, తన జీవితంలో ఎదురైన పలు సంఘటనలను అక్కడి విద్యార్థులతో పంచుకున్నారు. ఒకానొక దశలో వెనక్కి వెళ్ళిపోదామనుకున్న తరుణంలో తన తల్లి ప్రోత్సహిస్తే,తన అత్తమ్మ బాసటగా నిలిచారని,తన భర్త భుజం తట్టి ముందుకెళ్ళమని చెప్పినట్టు గుర్తు చేసుకున్నారు.ఈ క్రమంలో తనను తాను దృడంగా చేసుకుంటూ మరింత రాటు దేలినట్లు చెప్పుకొచ్చారు.ఇక్కడున్న విద్యార్థుల్లోంచే ఎంతోమంది రాజకీయ నాయకులు వచ్చి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమానికి మునుపు విద్యార్థినులంతా ఆమెకు పూలలుతో ఘన స్వాగతం పలికి చిరు సత్కారం చేశారు.

# బిసి కార్పోరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి.



**మున్సిపల్ కమీషనర్ ఎన్.రామారావు.**

పలాస,ఏప్రిల్ 04,మేజర్ న్యూస్.


రాష్ట్ర ప్రభుత్వం బిసిలు స్వయంశక్తితో ఎదిగేందుకు అర్హులైన లబ్దిదారులకు బిసి కార్పోరేషన్ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమీషనర్ ఎన్.రామారావు అన్నారు.మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం బిసి కార్పోరేషన్ ధరఖాస్తులకు ఇంటర్వూలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు మంజూరు అయిన లబ్దిదారులు వాటిని దుర్వినియోగం చేసుకోకుండా వారు ఎంచుకున్న మంచి వ్యాపారాల అభివృద్ధి చేసుకునేందుకు సిద్ధం కావాలన్నారు.ఈ రుణాలకు సంభందించి ప్రభుత్వం 50 శాతం రాయితీపై మంజూరు చేస్తుందన్నారు.ఎంతో మంది దరఖాస్తులు చేసిన లబ్దిదారులు ఉంటారని అయితే మున్సిపాలిటీ పరిధిలో 50 యూనిట్లుకు రుణాలు అందించేందుకే పరిమితిగా నిర్ణయించడం జరిగిందని అందుకోసం అసలైన అర్హులు, నిరుపేద లబ్దిదారులకే రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఎంపిక కాని వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం మరో మారు అవకాశం కల్పిస్తే వాటిలో మీరు ఎంపికయ్యే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం 720 ధరఖాస్తులకు సుమారు 630 మంది లబ్దిదారులు ఇంటర్వూలకు హాజరయ్యారు.ముందుగా లబ్దిదారుల ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్హులైన వారికి బ్యాంకు రుణాలుకు సిఫార్సుకు పంపనున్నారు.ఈ కార్యక్రమంలో సిటి మిషన్ మేనేజర్ మోహన్,వివిద సచివాలయాల సిబ్బంది,మెప్మా సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

# జిరాయితీ భూముల్లో రహదారి

## ప్రశ్నిస్తే దాడికి ప్రయత్నిస్తున్నారు-... బాదితులు అవేదన



కోటబొమ్మాళి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: మండలం మాసాహెబ్‌పేట పంచాయతీ సింహాద్రిపురం గ్రామానికి చెందిన పలు పేద కుటుంబాలాకు చెందిన జిరాయితీ భూముల్లో శ్మశానానికి రహదారి అని చెప్పి గ్రామానికి చెందిన పలువురు అధికారపార్టీ నాయకులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దౌర్జనంగా రహదారి నిర్మించారని, దీనిపై వారికి ప్రశ్నస్తే తమపైకి దాడి చేయడానికి వచ్చారని, ఈ విషయంపై పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకోలేదని బాదితులు వాపోతున్నారు. సింహాద్రిపురం గ్రామానికి చెందిన కూన ఇనుములు, కూన రాజశేఖర్, కూన నారాయణరావు, కూన రవి, కూన రామ్మూర్తి, కూన కృష్ణారావు, కూన విజయలక్ష్మి, కూన వానయ్య, కూన పరమేశ్వరరావు, కూన మోహనరావు, చింతాడ మహేష్‌లు శుక్రవారం విలేకర్లుతో మాట్లాడుతూ తమకు చెందిన సుమారు 3 ఎకరాల జిరాయితీ భూముల్లో గ్రామానికి చెందిన అధికార పార్టీ కార్యకర్తలు ముద్ద ధల్లేశ్వరరావు, బర్ల రవి, బర్ల సుందర్‌రావు, బర్ల రామన్న, బర్ల గోపి, రాజాపు యర్రన్న, అంబటి మెహన్, అంబటి ఆనందర్ తదితరులు శ్మశానానికి రోడ్డు వేశారని, మా భూముల్లో ఎందుకు రోడ్డు వేశారని గ్రామ పెద్దలతో కలిసి అడిగితే శ్మశానానికి రోడ్డు వేస్తున్నామని అడ్డు చెబితే ఊరుకునేది లేదంటూ వారు హెచ్చరించారని బాదితులు తెలిపారు. ఒకవేళ శ్మశానానికి రోడ్డు వేయటానికి స్థలం కావాలంటే తమ భూములకు గ్రామంలో ఉన్న ధర ప్రకారం చెల్లించి రోడ్డు వేసుకోవాలని కాని అలా కాకుండా ఉన్న కొద్ది భూముల్లో దౌర్జనంగా రోడ్డు వేయటం సరికాదని, దీనిపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని బాదితులు తెలిపారు.



## యస్ ఆర్ కే విద్యార్థి మిత్ర ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ.

కొత్తూరు ఏప్రిల్04(మేజర్ న్యూస్ ) కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర క్రింద ఇంటర్మీడియట్ విద్యార్థులకు మండల దేశం నేత తులసీ వర ప్రసాదరావు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు విద్యార్థులు అభ్యున్నతికి ప్రభుత్వం అందజేస్తున్న ఈ కార్యక్రమం సద్వినియోగం చెసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ బి రవికుమార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై గోవిందరావు, యల్ తాతబాబు, పుచ్చ అప్పారావు, కోయిలాపు సంజీవరావు, బోర శ్రీరాములు, పడాల వెంకట కృష్ణ,కాశీబాబు,రేగేటి కన్నయ్యస్వామి,సన్నిబోయిన తిరుపతి రావు,దారపు ఖగేష్ , వడమ శ్రీనివాసరావు,తదితరులు పాసల్గొన్నారు.


## మిషన్ వాత్సల్య పై అవగాహన పెంచుకోవాలి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ : మిషన్ వాత్సల్య పై అవగాహన పెంచుకోవాలని దంత సర్పంచ్ గొండు చాందిని మురళి అన్నారు. శుక్రవారం మండలం దంత మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల మిషన్ వాత్సల్యపై నిర్వహించి కార్యక్రమంలో అమె పాల్గొన్నారు. భారతదేశంలో పిల్లల రక్షణను మరియు శ్రేయస్సును నిర్ధారించడంలో మిషన్ వాత్సల్య పథకం గణనీయమైన ప్రాముఖ్యత కలిగి ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొండు నారాయణరావు తెలిపారు. పిల్లల హక్కులు, కిశోర బాలికల కు శారీరక, సామాజిక సమస్యలు, వాటి నివారణ మరియు బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడం, బాల్య వివాహాల నివారణపై సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు. కిశోర బాలికలకు పోషకాహార అవసరం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నరేష్ రవి, నేలవేణి చంద్రశేఖర్ గౌరీ చిన్నముడు ఉపాధ్యాయులు నిర్మల, రామారావు, జ్యోతి, వేణుగోపాలరావు, గణేస్, అంగన్వాడి కార్యకర్తలు ద్రాక్షాయిని , ద్రాక్ష వేణి రాజేశ్వరిలు పాల్గొన్నారు.

## న్యాయసేవలు పత్రికలు ద్వారా ప్రజలకు తెలియజేయాలి

**జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత**



కోటబొమ్మాళి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: పత్రికలు, మీడియాలలో విస్తృత ప్రచారం చేయడం ద్వారా జాతీయ లోక అదాలత్, ఉచిత న్యాయసహాయం, న్యాయ విజ్ఞాన సదస్సులు, వివిధ చట్టాల యొక్క సారాంశంలు ప్రజలందరిలోకి తీసుకొని వెళితే గ్రామ ప్రజలు, మారుమూల ప్రాంత ప్రజలు కూడా మండల న్యాయ సేవా సంఘం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకుని వారి జీవితాలను సుఖమయం చేసుకుంటారని జూనియర్ సివిల్ జడ్జి మరియు అధ్యక్షులు, మండల న్యాయ సేవా సంఘం అద్యక్షురాలు బి.ఎం.ఆర్ .ప్రసన్న లత అన్నారు. శుక్రవారం స్థానిక మీడియా పత్రిక ప్రతినిధులతో అమె ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే మే నెల 10వ తారీఖున ఈ సంవత్సరంలో రెండవ జాతీయ లోక్ అదాలత్‌ను జరప బోతున్నామని కనుక కోర్టులో పెండిరగ్లో ఉన్న కేసులు రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులు అదేవిధంగా భార్యాభర్తల కేసులు అన్నీ కూడా ఈ జాతియ లోకదాలతో రాజీ అవుతాయని అదే విధంగా బ్యాంకులలో పెండిరగ్లో ఉన్న లోన్ రికవరీ కేసులు అనగా ముందస్తు వ్యాజ్యముల రూపంలో కూడా కేసులను రాజీ చేయడం జరుగుతుందని, న్యాయవాదులు , పోలీసు ఎక్సైజ్ సిబ్బంది కక్షిదారులు మే 10వ తారీఖున జరగబోయే జాతి లోకదాలతో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



మెలియాపుట్టి. ఏప్రిల్ .4.మేజర్ న్యూస్

సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెలియాపుట్టి ఎస్. ఐ. రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మెలియాపుట్టి మండలం భావనాపురం పంచాయతీ పరిధిలోని సర్జిని గ్రామంలో పోలీసులు సంకల్పం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాలు, ఆన్ లైన్ మోసాలు, బెట్టింగ్స్, మత విషయాలు,దొంగతనాలు ఇతర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ.కార్యక్రమంలో ఏ ఎస్ ఐ. అప్పన్న, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## పోలీసుల ఆదేశాలు పాటించాలి



మెలియాపుట్టి. ఏప్రిల్ 4. మేజర్ న్యూస్...శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు, సంఘ విద్రోహక చర్యలు అరికట్టేందుకు పోలీసుల ఆదేశాలు తప్పక పాటించాలని మెలియాపుట్టి ఎస్. ఐ. రమేష్ బాబు అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేరాలు నియంత్రణ కొరకు జిల్లా ఎస్పీ. కె.వి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నేర నియంత్రణ కొరకు జిల్లా పోలీసులు రాత్రి సమయాలలో, పోలీసులు గస్తీ మరియు పెట్రోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ఎటువంటి కారణాలు లేకుండా రాత్రి 11 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై తిరిగితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎమర్జెన్సీ సమయాలలో తగిన ఆధారాలతో బయటికి రావాలని, పోలీసుల ఆదేశాలను ప్రజలు పాటించాలని ఎస్సై రమేష్ బాబు అన్నారు

## అదృశ్యమైన బాలిక ఆచూకీ 24 గంటల్లోగా కనుగొన్న ఎస్సై శ్రీనివాస్



రావికమతం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ : అదృశ్యమైన మైనర్ బాలిక ఆచూకీ 24 గంటల్లోగా కనుగొని తల్లిదండ్రులకు బాలికను శుక్రవారం కొత్తకోట ఎస్సై ఎం శ్రీనివాస్ అప్పగించారు. మండలంలోజెడ్. కొత్త పట్నం గ్రామానికి చెందిన బొబ్బిలి సాయి సంజన ఈనెల ఒకటవ తేదీ మంగళవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయిందని తల్లి కుమారి కొత్తకోట పోలీస్ స్టేషన్ కు బుధవారం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అమ్మాయి మైనర్ కావడంతో ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న కొత్తకోట ఎస్సై ఎం. శ్రీనివాస్ సహచర విద్యార్థులు, మైనర్ బాలిక ఇంటి పరిసరాల లో నివసిస్తున్న వారిని వివిధ కోణాలలో బాలిక అదృశ్యానికి సంబంధించి దర్యాప్తు చేపట్టారు. బాలిక తల్లిదండ్రులతో పాటు , ఇదే గ్రామానికి చెందిన మరొకరి మొబైల్ ఫోన్ లు అబ్జర్వేషన్లో ఉంచారు . లంబసింగి ప్రాంతంనుంచి జెడ్. కొత్తపట్నం గ్రామంలో అనుమానుతుల కు వస్తున్న ఫోన్లో ఆధారంగా హుటాహుటిన నాలుగు బృందాలు తో లంబసింగి ప్రాంతాలలో గాలింపు చేపట్టారు. దీనిలో భాగంగా బాలిక ఆచూకీ కనుగొన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కు బాలిక తల్లిదండ్రులకు అప్పగించారు.

# టెక్కలి నుండి చెట్ల తాండ్రకి రహదారి శంకుస్థాపన



టెక్కలి మేజర్ న్యూస్:04

రహదారి నిర్మాణ పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి నుండి చెట్ల తాండ్ర వరకు రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధులతో కోటి 43 లక్షలతో రహదారి నిర్మాణానికి స్థానిక తొలిసూరుపల్లి సమీపంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టెక్కలిని అభివృద్ధి చేయడానికి ప్రజలందరూ సహకరిస్తే వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో అందంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ రహదారి వల్ల చాలామంది అనేక ఇబ్బందులు పడుతున్నారని, అందుకే వెంటనే 30 అడుగుల విస్తీర్ణతో రహదారి పనులకు శంకుస్థాపన చేశానని త్వరలోనే రహదారి నిర్మాణ పనులు కూడా పూర్తవుతాయని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. రహదారి నిర్మాణంలో ఎవరికైనా నష్టం జరిగితే అలాంటి వారికి ప్రభుత్వ స్థలాలు కేటా ఇస్తానని హామీ ఇచ్చారు. అధిక వర్షాలు కురిసే సమయంలో ఈ రహదారిలో ప్రధానంగా శ్రీనివాస నగర్ సమీపంలో వర్షపు నీటి వలన ప్రజల పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కాదు అని, త్వరలోనే అక్కడ కూడా ఒక కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించానని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రకటించిన ప్రతి సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, త్వరలోనే ప్రతి ఒక్కరు చెప్పిన ప్రతి పథకాలు అందజేస్తామని అన్నారు. విద్యారంగంలో రానున్న జూన్ కల్లా విద్యార్థులకు పాఠశాల పరికరాలు, ప్రతి తల్లిదండ్రుల ఎకౌంటుకు 15 వేల రూపాయలు అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు త్వరలోనే రెండు కోట్ల రూపాయలతో రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. టెక్కలిలో ప్రతి వీధికి రహదారులు, కాలువలు, కొళాయిలు నిర్మాణ పనుల్లో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాకి దీటుగా టెక్కలిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నిరుపేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు కేటా ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ స్థలాలు, దేవాదయ శాఖ భూములను గుర్తించి వాటిని రక్షించే విధంగా కొత్త ల్యాండ్ గార్బింగ్ ఆక్ట్ కింద చట్టాన్ని తీసుకువచ్చి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో అలాంటివి గుర్తించి, వాటిలో పేదవాళ్ళకి ఇల్లు స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తిని ఆదేశించారు. నిరుద్యోగులుగా ఉన్న ప్రతి యువకులకు కొత్త పారిశ్రమాల ద్వారా అభివృద్ధి చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. టెక్కలి ప్రజలందరూ సహకరిస్తే త్వరలోనే టెక్కలిని మునిసిపాలిటీ చేస్తానని, టెక్కలిని మునిసిపాలిటీగా టిడిపి తప్ప ఎవ్వరూ చేయలేరని అన్నారు. గత ఐదు సంవత్సరాలు వైసిపి ప్రభుత్వం ప్రజలకు మాయమాటలతో మోసం చేసిందని, జగనన్న కాలనీలో భారీ అక్రమానాలు జరిగాయని, వాటి అన్నిటిని స్వాధీనం చేసుకొని నిజమైన నిరుపేద ప్రజలకు ఆ స్థలాలను కేటాయించి పట్టాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. టెక్కలి మధ్యలో ఉన్న పట్టుమహాదేవు కోనేరు నీ త్వరలోనే ఒక టూరిజం చేస్తానని మాట ఇచ్చారు. ప్రతి అభివృద్ధి పనులకు ప్రజలు సహకరిస్తే మండల కేంద్రాన్ని త్వరలోనే సుందరంగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు.

సైనిక నగర్ సమస్యలపై వినతి

కొన్ని సంవత్సరాల నుండి సైనిక్ నగర్ లో ఉన్న సమస్యలపై బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ స్థానిక ప్రజలు మంత్రితో మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి ఈ సైనిక్ నగర్లో రహదారులు లేక, త్రాగడానికి కొళాయిలు లేక, వీధిలో కాలువలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ సమస్యలను పరిశీలించి వెంటనే తీర్చే విధంగా సహకరించాలని మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వరప్రసాద్, డివిజనల్ రెవెన్యూ అధికారి ఎం కృష్ణమూర్తి, మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమర్,ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రాత్రి 11 గంటలు తర్వాత రోడ్లపై సంచారం నిషేధం...

### : పోలీసు వారి హెచ్చరిక..

నరసన్నపేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ :

నరసన్నపేట పట్టణంలో రాత్రి 11 గంటలకు తర్వాత ఎటువంటి అనుమతులు లేకుండా సంచరించకూడదని, తగిన కారణాలు లేకుండా సంచరించే వారిపై జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల ప్రకారం కఠిన చర్యలు చేపడతామని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాసరావు, సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశం మేరకు టెక్కలి సబ్ డివిజన్ లోని టెక్కలి, కోటబొమ్మాలి, సంతబొమ్మాలి, నౌపడ, నందిగాం, నరసన్నపేట, జలుమూరు, పోలాకి, సారవకోట, పాతపట్నం, మెలియాపుట్టి, కొత్తూరు మరియు హిరమండలం పోలీస్ స్టేషన్ల పరిధిలోని యావన్మంది ప్రజలకు పోలీస్ శాఖ బహిరంగ ప్రకటన జారీ చేసింది. శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు, సంఘ విద్రోహ చర్యలను అరికట్టే దిశగా, పోలీస్ శాఖ కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని దీంట్లో భాగంగా,



శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కే.వీ. మహేశ్వరరెడ్డి, (ఐపీయస్). ఆదేశాల మేరకు నేర నియంత్రణ కొరకు జిల్లా పోలీసులు రాత్రి సమయంలో ఖచ్చితమైన గస్తీ మరియు పెట్రోలింగ్ చేపడుతున్నారని, ఇకనుండి ఎటువంటి కారణం లేకుండా రాత్రిళ్ళు బహిరంగంగా తిరిగిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని, ఎటువంటి కారణాలు లేకుండా రాత్రి 11 గంటల తర్వాత తిరిగే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, తప్పనిసరి లేదా ఎమర్జెన్సీ సమయాల్లో తగిన ఆధారాలతో మాత్రమే రాత్రిపూట బయటకు రాగలరని, పోలీసు వారిచ్చిన ఆదేశాలను తప్పక పాటించగలరని అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (క్రైమ్స్),శ్రీకాకుళం జిల్లా, ఇంచార్జి టెక్కలి సబ్ డివిజనల్.అడిషనల్ . సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ (క్రైమ్స్)శ్రీకాకుళం. ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మార్కెట్ కమిటీల చైర్మన్ ల నియామకం...

### - నరసన్నపేట మార్కెట్ చైర్మన్ గా పాగోటి ఉమామహేశ్వరి.

### - జలుమూరు మార్కెట్ చైర్మన్ గా తర్ర బలరాం.

నరసన్నపేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ : నరసన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్గా కంబకాయ మాజీ సర్పంచ్ పాగోటి ఉమామహేశ్వరి, జలుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్గా తర్ర బలరాం నియమించబడ్డారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన 38 మంది మార్కెట్ కమిటీ చైర్మన్ లో నరసన్నపేట నియోజకవర్గం నుండి రెండు మార్కెట్ కమిటీ చైర్మన్ లో నియమించబడ్డారు. తమకు ఈ అవకాశం కల్పించిన కేంద్ర రాష్ట్ర మంత్రులకు, నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కు వీరు ధన్యవాదాలు తెలియజేశారు. తమపై రాష్ట్ర ప్రభుత్వం నమ్మకముతో అప్పగించిన పదవీ బాధ్యతలను రైతుల సంక్షేమం కోసం వినియోగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల అనుసారము పనిచేస్తామని ఒక ప్రకటనలో తెలియజేశారు



# గ్రామాలు అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**మూడు మండలాల పరిధిలో సుమారు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో రహదారులు అభివృద్ధికి శంకుస్థాపన**

**ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు**

**గౌరవ మంత్రి వర్యులు ప్రత్యేక చొరవతో నియోజకవర్గం అభివృద్ధి పరుగులు**



సంతబొమ్మాళి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :

గత వైకాపా ప్రభుత్వ హయాంలో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడిందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. మండలంలో చెట్ల తాండ్ర సంతబొమ్మాళి లో శుక్రవారం రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధులతో రహదారుల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీలకు వచ్చే ఆర్థిక సంఘ నిధులను వేరే వాటికి మళ్లించ దంతో గ్రామాలు అభివృద్ధి చెందలేదని,గడిచిన ఐదు సంవత్సరాల్లో గ్రామాలకు కనీస మౌలిక సదుపాయలు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పల్లెలను అభివృద్ధి చేసే దిశగా కార్యాచరణ చేపట్టిందని గ్రామాలకు అవసరమైన మౌళిక సదుపాలయ కోసం నిధులు మంజూరు చేసిందని అన్నారు. గ్రామాలన్నీ ప్రగతి పథంలో పయనిం చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. టెక్కలి నుంచి చెట్లతాండ్ర వరకు రూ. ఒక కోటి 43 లక్షల అంచనా వ్యయంతో రహదారి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి వరకు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో రహదారి పనులకు నిధులు మంజూరుతో పాటు శంకుస్థాపన చేచడం జరిగిందని అన్నారు.

### పలు గ్రామాలకు అనుసందానంగా ఉన్న రహదారలుకు నూతన హంగులు:

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో అత్యధిక నిధులు నియోజకవర్గానికి మంజూరు చేసిప్రజలు మన్నులు పొందుతున్నారు. గ్రామాలకు అవసరమైన మౌళిక సదుపాలు కల్పిస్తున్నారు. సుమారు రూ.4 కోట్ల రూపాయలతో పలు రహదారులు శంకుస్థాపన చేశారు. తొలుసూరుపల్లి నుంచి భగవాన్‌పురం, చెట్లతాండ్ర రహదారి పనులకు శంకుస్థాపన, భగవాన్ పురం నుంచి అరికివలస మీదుగా చెట్లతాండ్ర,డీజీపురం వడ్డితాండ్ర,సంతబోమ్మాళి,కోటబోమ్మాళి సూమారు 20 గ్రామాలను అనుసందానం అయ్యే రహదారి పనులకు శంకుస్థాపన చేశారు.

### నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే:

రహదారులు అభివృద్ధి పనులు చేపడుతున్న గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాల్సిందేనని ఆదేశించారు. సకాలంలో పనులు పూర్తయ్యేలా సూచించారు.ప్రధానంగా సీసీ, బీటీ రహదారులు, డ్రైనేజీలు నిర్మాణం వంటి పనులు వేగ వంతం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా:

గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా రహదారులు అస్తవ్యస్తంగా మారాయి.కొత్త రహదారులు చేపట్టకపోగా, ఉన్న వాటిని కూడా కనీసం మరమ్మతులు చేపట్టలేదని ఆరోపించారు.రహదారులుఅస్థవ్యస్థంగా దర్శనం ఇచ్చాయి.కనీసం గుంతలు కూడా పూడ్చని పరిస్థితి .. ఐదేళ్లు ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పల్లె పండగ పేరు నిధులు మంజూరు చేసి పల్లెల్లో పండగ వాతావరణం తీసుకు వచ్చింది కూడమి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కింజరాపు హరి వరప్రసాద్, ఎల్ ఎల్ నాయుడు జీరు భీమారావు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు

# విశాఖపట్నం పోర్టులోకి అతిపెద్ద బాక్సైట్ నౌక రాక

## - సరకు రవాణాలో దూసుకుపోతున్న పోర్ట్




సూర్య ప్రతినిధి, విశాఖపట్నం :


ఏప్రిల్ 3, 2025: నగరంలో ఉన్న వేదాంత అల్యూమినియం యూనిట్ వైజాగ్ జనరల్ కార్గో బెర్త్ ప్రైవేట్ లిమిటెడ్ (వీజీసీబీ) భారతీయ నౌకాశ్రయ రంగంలో కొత్త మైలురాయిని చేరుకుంది. దేశంలో ఇప్పటివరకు వచ్చిన అతిపెద్ద బాక్సైట్ నౌకలలో ఒకటైన ఎంవీ కెప్టెన్ లియోనిడాస్ ను విజయవంతంగా బెర్త్ చేసింది. ఈ నౌక 199,500 మెట్రిక్ టన్నుల బాక్సైట్ ను తీసుకువచ్చింది. ఇది పోర్ట్ కార్గో నిర్వహణ సామర్థ్యాన్ని పెంచింది. ఎంవీ కెప్టెన్ లియోనిడాస్ విజయవంతంగా చేరడం విశాఖపట్నం పోర్ట్‌ను అంతర్జాతీయ బాక్సైట్ వ్యాపారంలో ప్రధాన కేంద్రంగా మార్చడానికి తోడ్పడుతుంది. గత ఏడాది ఎంవీ హువాహైన్ నౌక వీజీసీబీ టెర్మినల్‌లో విజయవంతంగా చేరింది. 199,900 మెట్రిక్ టన్నుల మ్యాంగనీస్ ఓర్ ను డెలివరీ చేసింది. ఇది భారతదేశంలోని ఏ పోర్ట్‌కైనా వచ్చిన అతిపెద్ద సింగిల్-కార్గో షిప్‌మెంట్‌గా నిలిచింది. ఆధునిక సాంకేతికతలలో పెట్టుబడులు పెట్టడం, సమర్థవంతమైన కార్యకలాపాలు చేపట్టడం ద్వారా విశాఖపట్నాన్ని ప్రముఖ అంతర్జాతీయ ట్రాన్స్‌షిప్‌మెంట్ హబ్‌గా మరింతగా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉంది. ఎంవీ కెప్టెన్ లియోనిడాస్ నౌక 50 మీటర్ల వెడల్పు, 17.9 మీటర్ల డ్రాఫ్ట్, 203,095 మెట్రిక్ టన్నుల డెడ్‌వెయిట్ టన్నేజ్ (డీడబ్ల్యూటీ) తో వీజీసీబీ టెర్మినల్ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. భారీ కార్గోను త్వరితగతిన అన్‌లోడ్ చేయడం ద్వారా పోర్ట్ ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచింది. ఇది అధునాతన సౌకర్యాలతో ఉన్న పోర్టుగా వీజీసీబీ ప్రతిష్టను బలోపేతం చేస్తోంది. వేగవంతమైన టర్న్-రౌండ్ సమయాలు, తక్కువ ఆపరేషనల్ ఖర్చులు, మెరుగైన మౌలిక వసతులతో వీజీసీబీ పోర్ట్ బల్క్ కమోడిటీస్ ట్రాన్స్‌షిప్‌మెంట్‌కు కీలక కేంద్రంగా మారుతోంది. ఈ సందర్భంగా వీజీసీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డైరెక్టర్ చిక్కాల సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ మైలురాయి మాకు గొప్ప గౌరవాన్ని కలిగించిందన్నారు. భారతదేశ నౌకాశ్రయ రంగానికి మా సహకారాన్ని కొనసాగిస్తూ.. ఇంత భారీ కార్గోను కేవలం ఐదు రోజుల్లో దిగ్విజయంగా అన్‌లోడ్ చేయడం గొప్ప సాధనంగా భావిస్తున్నామన్నారు. ఇది మా ఆపరేషనల్ ఎక్సలెన్స్‌కు నిదర్శనమన్నారు. విశాఖపట్నాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ ట్రాన్స్‌షిప్‌మెంట్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే మా వ్యూహాత్మక దృష్టికి బలాన్ని ఇస్తుందన్నారు. పెరుగుతున్న నౌకాశ్రయ పరిశ్రమకు మరింత దోహదపడే దిశగా ముందుకు సాగాలని ఆశిస్తున్నామని తెలిపారు. వీజీసీబీ (వేదాంత లిమిటెడ్ అనుబంధ సంస్థ) విశాఖపట్నం పోర్ట్‌లోని ఔటర్ హార్బర్‌లో జనరల్ కార్గో బెర్త్ (జీసీబీ)ను మెకానైజ్డ్ కోల్ హ్యాండ్లింగ్, మల్టీ-కార్గో హ్యాండ్లింగ్ సదుపాయాల మెరుగుదల కోసం డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ %డ% ట్రాన్స్‌ఫర్ (డీబీఎఫ్ఓటీ) మోడల్ ఆధారంగా ప్రైవేట్ భాగస్వామ్యంతో 30 సంవత్సరాల కాంట్రాక్ట్ పొందింది. ఈ ప్రాజెక్ట్ పోర్ట్‌లో కోల్ డస్ట్ పొల్యూషన్ తగ్గించడానికి తీసుకున్న ముఖ్యమైన చర్యల్లో ఒకటి. ఈ ప్రాజెక్ట్ వేదాంత లిమిటెడ్ నేతృత్వంలోని కన్సార్టియంకు అప్పగించబడింది. వైజాగ్ జనరల్ కార్గో బెర్త్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రత్యేక సంస్థ (స్పెషల్ పర్పస్ వెహికిల్ - ఎస్పీవీ) ద్వారా నిర్వహించబడుతోంది. ఈ ప్రాజెక్ట్ 200,000 డబ్ల్యూటీ సామర్థ్యమున్న నౌకలకు సరిపడేలా బెర్త్ పొడిగింపు, మల్టీ-కార్గో హ్యాండ్లింగ్ ఫెసిలిటీ పూర్తి స్థాయిలో మెకానైజేషన్ వంటి అభివృద్ధి పనులను కలిగి ఉంది

## అనకాపల్లి జిల్లాకు భారీ బల్క్ డ్రగ్స్ కంపెనీ

**రూ.5,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్న లారెస్ ల్యాబ్స్ లిమిటెడ్**

**7,500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**

**భూములు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత**



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:

అనకాపల్లి జిల్లా గోరపూడి గ్రామంలోని ఐపీ రాంబిల్లి ఫేజ్-2లో లారెస్ ల్యాబ్స్ సంస్థ బల్క్ డ్రగ్స్ పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. లారెస్ ల్యాబ్స్ దాదాపు రూ. 5,000 కోట్లు ఇక్కడ పెట్టుబడిగా పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 7,500 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ల్యారెస్ ల్యాబ్స్ ఇప్పటికే విశాఖ పరిసర ప్రాంతాల్లో 2007 నుంచి పెట్టుబడులు పెడుతూ వస్తోంది. ఇప్పటివరకు రూ.6,500 కోట్లతో తయారీ యూనిట్లు నెలకొల్పగా, 10 వేల మందికి ఉద్యోగాలు దక్కాయి. లారెస్ ల్యాబ్స్ సంస్థకు బెంగళూర్, హైదరాబాద్‌లో కూడా యూనిట్లు ఉన్నాయి. సంస్థ విస్తరణలో భాగంగా రాంబిల్లిలో పరిశ్రమలు పెడుతోంది. ఫర్మంటేషన్, క్రాప్ సైన్స్ కెమికల్స్, గ్రీన్ కెమిస్ట్రీ వంటి స్పెషాలిటీ కెమికల్స్ ఉత్పత్తి చేయనుంది. ఏపీలో సంస్థ విస్తరణపై కొద్ది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వంతో లారస్ ల్యాబ్స్ సంప్రదింపులు జరుపుతోంది. లారస్ ల్యాబ్స్ సీఈవో చావా సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చావా నరసింహారావు లు గురువారం రాత్రి సిఎం చంద్రబాబును సచివాలయంలో కలిశారు. భూకేటాయింపులు జరిపినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సంస్థ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ విధానమని చెప్పిన ముఖ్యమంత్రి భూ కేటాయింపులతో పాటు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని సాధ్యమైనంత త్వరగా క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభించాలని కోరారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా పెద్దఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు గా హరికృష్ణ



అనకాపల్లి, ఏప్రిల్ 4, ప్రభాత వార్త : అనకాపల్లి నియోజకవర్గం వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు గా సుందరయ్యపేటకు చెందిన బాదపు హరికృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేసారు. సుందరయ్యపేట గ్రామ ఉప సర్పంచ్ గా ప్రస్తుతం గ్రామంలో సేవలు అందిస్తున్నారు. హరికృష్ణ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గా పని చేసారు. యువతతో కలిసి సాంఘిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి కార్యక్రమాలు హరికృష్ణ ను యువజన విభాగం అధ్యక్ష పదవి వరించింది.

## భరణికం గ్రామ పరిసరాలలో డ్రోన్ సాయంతో ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు

**5 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**



పరవాడ ,ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:

ప్రజా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గట్టి చర్యలు తీసుకుంటున్నామని సీఐ మల్లికార్జున రావు తెలిపారు శుక్రవారం భరణికం గ్రామ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరా సహాయంతో ఓపెన్ డ్రింకింగ్ కార్యకలాపాలు గుర్తించి తక్షణమే కేసులు నమోదు చేశారు.ప్రమాదకర ప్రాంతాల్లో డ్రోన్ పర్యవేక్షణ నిర్వహిస్తూ, కొంతమంది వ్యక్తులు మద్యపానానికి పాల్పడుతున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు, ఎస్ఐ బి. కృష్ణరావు మరియు సిబ్బంది స్థానికంగా దాడి నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారనీ తెలిపారు. వారిపై సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేశామన్నారు.ఇటువంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనబోద్దని, పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని పరవాడ పోలీసులు హెచ్చరిస్తున్నారు. డ్రోన్ పర్యవేక్షణ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగిస్తూ నిరంతరంగా గస్తీలు నిర్వహించబడతాయనీ అన్నారు. ప్రజలు శాంతియుతంగా ఉండాలని కోరుతున్నామన్నారు.